జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :25 పేజీలు 8 వెల : 5 బుధవారం 22 అక్టోబర్ 2025



విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో


మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్

UM TV

Contact : 94401 40418, 63038 17489

## నేటినుంచి చంద్రబాబు దుబాయ్ పర్యటన

మూడ్రోజులపాటు పారిశ్రామికవేత్తలతో భేటీ

విశాఖ సిఐఐ సదస్సుకు స్వయంగా ఆహ్వానం

2లో..



2లో..

## భీమవరం డీఎస్పీ జయసూర్యపై నివేదిక

తరచూ సివిల్ వివాదాల్లో తలదూర్చడంపై ఆగ్రహం

ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిన డిప్యూటీ సిఎం పవన్



2లో..

## బంగాళా ఖాతంలో అల్పపీడనం

తెలంగాణలో ఐదురోజులు మోస్తరు వర్షాలు

# అమరావతి నిర్మాణంలో అమృత్ పథకం



### 281 పనులకు రూ.10,319. 93 కోట్ల నిధులు

### ఆదేశాలు జారీ చేసిన మున్సిపల్ శాఖ

**అమరావతి:**రాజధాని అమరావతి నిర్మాణంతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా పట్టణాలలో తాగునీరు, డ్రైనేజీ సదుపాయాలను మెరుగు పరచడానికి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. అమృత్ 2.0 పథకం కింద 281 పనులకు రూ.10,319. 93 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు మున్సిపల్ శాఖ తెలిపింది. ఈ మేరకు మున్సిపల్ పరిపాలన శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఏపీయూఎఫ్ఐడీసీ, పబ్లిక్ హెల్త్, గ్రీన్ బిల్డింగ్స్ కార్పొరేషన్లకు ఈ పనుల నిర్మాణంతోపాటు నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు జారీ చేసి ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. మరోవైపు ఈ పనులు తీసుకునే సంస్థలు.. ఒప్పందం సమయంలో కొంత మొత్తం సెక్యూరిటీగా చెల్లించాలనే నిబంధనను విధించింది. ఈ పనులు సాగుతున్న సమయంలో ఈ నిధులు కట్ చేయకుండా మాఫీ చేసేందుకు అనుమతి సైతం ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం, పట్టణాల వాటా కోసం అవసరమైన నిధులను సేకరించేందుకు ఒఖజఈఎఆఅకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇది రాష్ట్ర పట్టణాభివృద్ధి చరిత్రలోనే అతి పెద్ద పెట్టుబడి పెట్టిన ప్రాజెక్ట్‌గా రికార్డుల్లో నమోదవనుంది.అయితే మొత్తం ప్రాజెక్టు ఖర్చులో కేంద్రం రూ. 2, 470 కోట్లు.. రాష్ట్ర ప్రభుత్వం రూ.2, 490 కోట్లు విడుదల చేయను న్నాయి. ఇక ఫైనాన్స్ కమిషన్ నిధులు రూ. 925 కోట్లు విడుదల చేయనుంది.

## ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు లక్ష్మీనాయుడు హత్యకేసు విచారణ



2లో..

నిందితులను కఠినంగా శిక్షించాలని స్పష్టమైన ఆదేశాలు

శాంతిభద్రతలపై సిఎం చంద్రబాబు సీమక్ష

నాయుడు కుటుంబానికి రెండెకరాల భూమి..5లక్షల నగదు పరిహారం

మంత్రులు అనిత, నారాయణ, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, కందుకూరు ఎమ్మెల్యే, ఉన్నాతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. లక్ష్మీనాయుడు హత్య ఘటన అమానవీయం, అమానుషమన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా

విధి నిర్వహణలోఎందరో పోలీసుల ప్రాణార్పణం

అమరులను సంస్మరించుకోవడం మన విధి

అమరుల కుటుంబానికి అన్ని విధాలుగా అండ

నిజామబాద్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటి పరిహారం

మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాల్సిందే

ఈగిల్ టీమ్‌తో డ్రగ్స్ ముఠా అరికడుతున్నాం

సైబర్ నేరాలపై పోలీసుల కృషి ప్రశంసనీయం

పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భగా రేవంత్ నివాళి

2లో..







2లో..

## ప్రజారోగ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసింది

గెలిచిన వారు ఏ పార్టీలో ఉన్నారో ?

దానం నాగేందర్ స్టార్ కాంపెయినర్ ఎలా

ఖైరతాబాద్ బస్తీ దవాఖానలను పరిశీలించిన కెటిఆర్

ప్రభుత్వ వైద్యానికి సుస్తీ పట్టిందని విమర్శ

దానం నాగేందర్ ఏ పార్టీలో గెలిచారు, ఏ పార్టీకి ప్రచారం చేస్తున్నాడని నిలదీశారు. ఏఐసీసీ అంటే.. ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీలో గెలిచిన వాళ్లను తీసుకుని, వాళ్ల పార్టీ క్యాంపెయినర్ల జాబితాలో పెట్టారని మండిపడ్డారు.

## బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి నామినేషన్

కిషన్ రెడ్డి, రామచంద్రరావుతో కలసి వచ్చిన దీపక్

ముగిసిన నామినేషన్ల పర్వం

150కిపైగా నామినేషన్లు దాఖలవగా.. అభ్యర్థుల సంఖ్య 100 మార్క్‌ని దాటింది. మూడు గంటల తర్వాత గేటు లోపల ఉన్న వారికి మాత్రమే అధికారులు నామినేషన్లు వేసేందుకు అవకాశం కల్పించారు. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు భారీగా నామినేషన్స్ వేశారు. ఆర్ఆర్ఆర్ బాధిత రైతులు, ఓయూ నిరుద్యోగ వికాస నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు.



2లో..



2లో..

## వేడెక్కిన జూబ్లీహిల్స్ ప్రచారం

దీపక్ రెడ్డికి మద్దతుగా కేంద్రమంత్రుల ప్రచారం

జూబ్లీహిల్స్ కిషన్ రెడ్డి అడ్డా అన్న బండి సంజయ్



2లో..

## ప్రమోద్ కుటుంబానికి అండగా ఉంటాం

బాధిత కుటుంబానికి డిజిపి పరామర్శ

అంకితభావంతో పనిచేసే పోలీసును కోల్పోయాం

రియాజ్ ఎ న్‌కౌంటర్‌పై విచారణ

ఆస్పత్రిలో గాయపడ్డ ఆసిఫ్‌కు పరామర్శ

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# భీమవరం డీఎస్పీ జయసూర్యపై నివేదిక

అమరావతి: భీమవరం డీఎస్పీ జయసూర్య వ్యవహారాలపై పశ్చిమ గోదావరి ఎస్పీతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్చించారు. సివిల్ తగాదాల్లో తలదూరుస్తున్న డిఎస్పీపై నివేదిక ఇవ్వాలని ఎస్పీని ఆదేశించారు. డీఎస్పీ జయసూర్యపై పవన్ కళ్యాణ్‌కు తరచూ ఫిర్యాదులు వెళ్లాయి. పేకాట శిబిరాలు పెరిగిపోయాయని, సివిల్ వివాదాలలో జయసూర్య జోక్యం చేసుకొంటున్నారని, కొందరి పక్షం వహిస్తూ కూటమి నేతల పేరు వాడుతున్నట్లు పవన్‌కు ఫిర్యాదులు వచ్చాయి. ఈ అంశంపై వెంటనే చర్యలు ఉపక్రమించారు పవన్. పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో దీనిపై ఫోన్‌లో చర్చించారు. డీఎస్పీకి సంబంధించిన వ్యవహారంపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డీఎస్పీ జయసూర్యపై వచ్చిన ఫిర్యాదుల విషయాన్ని ప్రస్తావించి అతడి వ్యవహారశైలిపై నివేదిక పంపించాలని ఎస్పీకి పవన్ ఆదేశాలు జారీ చేశారు.అసాంఘిక వ్యవహారాలకు డీఎస్పీ స్థాయి అధికారి అండగా ఉండటాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు. పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చకుండా చూడాలని ఎస్పీకి ఉపముఖ్యమంత్రి సూచించారు. ఇలాంటి వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. ప్రజలందరినీ సమదృష్టితో చూసి శాంతి భద్రతలను పరిరక్షించాలని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీకి పవన్ కళ్యాణ్ ఫోన్‌లో ఆదేశాలు జారీ చేశారు.

## బంగాళా ఖాతంలో అల్పపీడనం

హైదరాబాద్: తెలంగాణలో రాగల ఐదురోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. నైరుతి బంగాళాఖాతం ప్రాంతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఇవాళ ఉదయం అల్పపీడనంగా మారిందని పేర్కొంది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ బుధవారం మధ్యాహ్నం నాటికి ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు ఆనుకొని ఉన్న నైరుతి, పశ్చిమ వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే ఛాన్స్ ఉందని చెప్పింది. ఆ తర్వాత పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర వైపు కదులుతూ 24గంటల్లో మరింత బలపడే అవకాశాలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణలో ఐదురోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. బుధవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఖమ్మం, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది.

గురువారం, శుక్రవారాల్లో నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని.. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో భారీ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణశాఖ వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గడిచిన 24గంటల్లో రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, జనగాం, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాలతో పాటు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని టీజీడీపీఎస్ వివరించింది.

## వేడెక్కిన జూబ్లీహిల్స్ ప్రచారం



హైదరాబాద్: జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం వేడెక్కింది. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ ర్యాలీ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను విమర్శించారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. ఏయ్ బిడ్డా? జూబ్లిహిల్స్ కిషన్ రెడ్డి అడ్డా అంటూ ప్రారంభించిన ఆయన.. కిషన్ రెడ్డి నాయకత్వంలో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే అని ఆయన విమర్శించారు. ఈ రెండు పార్టీలు కలిసి ప్రజలను దోచుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.. ఈ రెండు పార్టీల పాలనలో జూబ్లిహిల్స్ ప్రజలకు ఒరిగిందేమిటి? అని ఆయన ప్రశ్నించారు. బీజేపీ కార్యకర్తలపై దాడులు జరిగినా పోలీసులు పట్టించుకోవడం లేదని, అయితే హరీష్ రావు చెప్పగానే ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయన్నారు. అసదుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్‌కు మద్దతిస్తే, ఆయన తమ్ముడు బీఆర్ఎస్‌కు వత్తాసు పలుకుతున్నారని, బీజేపీని ఓడించడమే మజ్లిస్ పార్టీ ప్రధాన లక్ష్యమని సంజయ్ వ్యాఖ్యానించారు. జూబ్లిహిల్స్‌లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయడం లేదు? ఈ రెండు పార్టీలతో చేసుకున్న బేరసారాలే నిదర్శనం అని ఆయన అన్నారు. బీజేపీ గెలిస్తేనే కేంద్ర నిధులతో జూబ్లిహిల్స్ అభివృద్ధి సాధ్యమని చెప్పారు. కిషన్ రెడ్డి మరిన్ని నిధులు తెచ్చి హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తారు. కానీ కాంగ్రెస్ గెలిస్తే బంజారాహిల్స్ పెద్దమ్మతల్లి స్థలాన్ని మజ్లిస్‌కు ధారాదత్తం చేసేలా ఒప్పందాలు కుదుర్చుకుంటారని సంజయ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌పై కోపంతో బీఆర్ఎస్‌కు ఓటేయడం అంటే రెండు పార్టీలకీ బలమిచ్చినట్లేనని అన్నారు. బీజేపీని గెలిపించండి? ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పండని బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ చీఫ్ రామచందర్ రావు, గౌతమ్ రావు, పాయల్ శంకర్ తదితర నేతలు హాజరయ్యారు.

# ప్రమోద్ కుటుంబానికి అండగా ఉంటాం



నిజామాబాద్: ఇటీవల విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటామని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. నిజామాబాద్‌లోని కానిస్టేబుల్ ఇంటికి వచ్చిన డీజీపీ, ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి పలువురు ఉన్నతాధికారులు.. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియా సమావేశంలో డీజీపీ మాట్లాడారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసే ఒక మంచి కానిస్టేబుల్‌ను కోల్పోయామన్నారు. ఇది పోలీస్ శాఖను తీవ్రకలవరానికి గురి చేసిందన్నారు. రియాజ్ ఎన్‌కౌంటర్ ఘటనపై విచారణ జరుగుతోంది. విచారణ జరుగుతున్నప్పుడు కేసు గురించి మాట్లాడితే దర్యాప్తు అధికారిని ప్రభావితం చేసినట్లు అవుతుంది. ప్రమోద్ కుటుంబానికి రూ.కోటి పరిహారం, సెప్టెంబరు నెల వేతనం ఎంత తీసుకున్నారో ఆ మొత్తాన్ని పదవీ విరమణ తేదీ వరకు ప్రతినెలా ఆయన కుటుంబానికి అందించాలని, 300 గజాల ఇంటి స్థలం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, పోలీసు భద్రత, వెల్ఫేర్ బోర్డుల నుంచి రూ.24 లక్షల పరిహారం, పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. నిజామాబాద్‌లో ఇటీవల చోటుచేసుకున్న సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఆ హత్య కేసులో ప్రధాన నిందితుడు రౌడీషీటర్ రియాజ్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందగా, అతన్ని పట్టుకునే క్రమంలో మరొక యువకుడు ఆసిఫ్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం ఆసిఫ్ ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉండగా, ఆయన సాహసాన్ని ప్రశంసిస్తూ రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ మంగళవారం నాంపల్లిలోని మల్లారెడ్డి ఆసుపత్రిలో ఆయనను పరామర్శించారు.

ఆసుపత్రిలో ఆసిఫ్‌ను కలసిన డీజీపీ శివధర్‌రెడ్డి ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుండి ఆరా తీశారు. డాక్టర్లు వివరించిన ప్రకారం ఆసిఫ్‌పై సర్జరీ పూర్తయిందని, ప్రస్తుతం ఆయన చేతి నరాలను సవ్యంగా కలిపి సాధారణ స్థితికి తీసుకురావడానికి చికిత్స కొనసాగుతున్నదని తెలిపారు. ఆసిఫ్ పరిస్థితి స్థిరంగా ఉందని డీజీపీ వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన డీజీపీ శివధర్‌రెడ్డి, ఆసిఫ్ చాలా ధైర్యంగా, నిజమైన పోలీసు స్ఫూర్తితో వ్యవహరించాడు. నిందితుడిని పట్టుకునే ప్రయత్నంలో ఆయన చూపిన సాహసం ప్రశంసనీయం. ఆయన వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుంది. అంతేకాదు, ఆసిఫ్ ధైర్యాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి గ్యాలంట్రీ మెడల్ కోసం సిఫార్సు చేస్తామని తెలిపారు. నిందితుడు రియాజ్ చేసిన దాడిలో ఆసిఫ్ రెండు చేతులకు లోతైన కత్తిగాట్లు అయ్యాయి. చేతి నరాలు కోసుకు పోవడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. మొదట స్థానికంగా ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం ఆయనను హుటాహుటిన హైదరాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం మల్లారెడ్డి ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నారు. డాక్టర్లు ఆసిఫ్‌పై సర్జరీ విజయవంతంగా పూర్తయిందని, కొద్ది వారాల్లో ఆయన కోలుకుంటారని తెలిపారు. గత వారం జరిగిన ఈ ఘటనలో రౌడీషీటర్ రియాజ్‌ను నిజామాబాద్ పోలీసులు అక్టోబర్ 17న అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. అయితే ఆ సమయంలో అతను సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌పై కత్తితో దాడి చేసి అక్కడి నుంచి పారిపోయాడు. తీవ్ర గాయాల కారణంగా కానిస్టేబుల్ ప్రమోద్ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర పోలీస్ శాఖ, నిందితుడిని పట్టుకునేందుకు పెద్ద ఎత్తున దాడులు చేపట్టింది. చివరికి రియాజ్‌ను పట్టుకునే క్రమంలో ఆసిఫ్ ధైర్యంగా ఎదుర్కొని తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం రియాజ్‌ను పట్టుకొని ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో రియాజ్ మరోసారి పోలీసులు పై దాడికి పాల్పడి ఆయుధాలు లాక్కునేందుకు యత్నించాడు. ఆత్మరక్షణార్థం పోలీసులు జరిపిన కాల్పుల్లో రియాజ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన తర్వాత పోలీస్ శాఖలో ఆసిఫ్ సాహసానికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఒక సాధారణ వ్యక్తి అయినా పోలీసుల మాదిరిగా ప్రమాదంలో పాల్గొని నిందితుడిని పట్టుకునేందుకు సాహసం చేసినందుకు ఆయనను రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసిస్తున్నారు. డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నట్లుగా, ఆసిఫ్ సాహసాన్ని గుర్తించి గ్యాలంట్రీ అవార్డుకు సిఫార్సు చేయడం ద్వారా ఆయనకు తగిన గౌరవం అందించనున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టులు లొంగిపోవాలని ఇప్పటికే సీఎం సూచించారు. తెలంగాణ నుంచి ఇంకా దాదాపు 65 మంది మావోయిస్టులు యాక్టివ్‌గా ఉన్నారు. వారిపై ఉన్న కేసుల విషయంలో సానుభూతితోనే వ్యవహరిస్తాం, ఎలాంటి వేధింపులు ఉండవని డీజీపీ తెలిపారు.



## ప్రజారోగ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసింది: కేటీఆర్

**హైదరాబాద్:** పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేక పోతున్నారని.. వాళ్ళకి సిగ్గనిపించడం లేదా అని ప్రశ్నించారు. స్పీకర్ దగ్గర తాము పార్టీ మారలేదని అబద్దాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. దానం నాగేందర్ పేరు కాంగ్రెస్ పార్టీ క్యాంపెయినర్ల లిస్టులో ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. దానం నాగేందర్ ఏ పార్టీలో గెలిచారు, ఏ పార్టీకి ప్రచారం చేస్తున్నాడని నిలదీశారు. ఏఐసీసీ అంటే.. ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీలో గెలిచిన వాళ్లను తీసుకుని, వాళ్ల పార్టీ క్యాంపెయినర్ల జాబితాలో పెట్టారని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ హైదరాబాద్‌ను గాలికొదిలేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బస్తీ దవాఖానలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. హైదరాబాద్‌ను రేవంత్ గాలికి వదిలేశారని చెప్పారు. ప్రజల ఆరోగ్యం మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులతో కలిసి ఖైరతాబాద్ లోని ఇబ్రహీంనగర్ బస్తీ దవాఖాన, అంగన్‌వాడీ కేంద్రాని సందర్శించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానలో సదుపాయాలను పరిశీలించారు. మందులు, పరికరాల పని తీరు, దవాఖానలో అందుతున్న వైద్య సేవల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ నలువైపులా నాలుగు టిమ్స్ దవాఖానలను ప్రారంభించిందని చెప్పారు. 90 శాతం పనులు బీఆర్ఎస్ హయాంలోనే పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 10 శాతం పనులు చేయడానికి ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని మండిపడ్డారు. బస్తీ దవాఖానలను రేవంత్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

ఈ సందర్భంగా తమకు 4 నెలలుగా జీతాలు రావడం లేదని, జీతాల విషయంలో ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని మహిళా డాక్టర్ తెలిపారు. అంగన్‌వాడి కేంద్రంలో సమస్యలపై ఆరా తీశారు. చిన్నారులకు చా÷-లకెట్లు పంపిణీ చేశారు.

# లక్ష్మీ నాయుడి హత్య బాధాకరం



అమరావతి:కందుకూరులో లక్ష్మీ నాయుడి హత్య బాధాకరం అని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని పరామర్శించాం అని తెలిపారు. ఆర్థిక లావాదేవీల వల్లే లక్ష్మీ నాయుడి హత్య జరిగిందని, నిందితుడికి బెయిల్ రాకుండా శిక్షపడేలా చేస్తాం అని చెప్పారు. 'కందుకూరులో లక్ష్మీ నాయుడు హత్య బాధాకరం. సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రి నారాయణతో కలిసి తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని పరామర్శించాము. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కూడా ఉన్నారు. కుటుంబ నేపథ్యం అంతా చూశాం. హత్య కేవలం ఆర్థిక లావాదేవీల కారణంగానే జరిగింది. మంచి స్నేహితులుగా ఉండి వ్యాపారం చేసుకున్నారు. చిన్న ఆర్థిక లావాదేవీలతో వీరి మధ్య విభేదాలు వచ్చాయి. విభేదాలు హత్యకు దారి తీసింది. కార్ దాడితో ఇంత దారుణంగా హత్య చేసే పరిస్థితి రాకూడదు. నిందితుడికి శిక్ష పడాలని లక్ష్మీ నాయుడు భార్య కోరారు. నిందితుడికి బెయిల్ రాకుండా శిక్ష పడేలా చూస్తాం. హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించాం' అని హోంమంత్రి తెలిపారు. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ గారు డీజీపీని నివేదిక అడగడంలో ఎలాంటి తప్పులేదు అని, తనకు వచ్చిన సమాచారాన్ని పవన్ వెల్లడించడంలో తప్పేముందని హోంమంత్రి అనిత ప్రశ్నించారు. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ గారు డిఎస్పీపై నివేదిక కోరవచ్చు, అందులో తప్పేంటి. భీమవరం డిఎస్పీ వ్యవహార శైలికి సంబంధించి నివేదిక హోంశాఖ దగ్గర ఉంది. డిప్యూటీ సీఎంగా పవన్.. డీజీపీని నివేదిక అడగడంలో ఎలాంటి తప్పు లేదు. తనకు వచ్చిన సమాచారాన్ని పవన్ వెల్లడించడంలో తప్పేముంది. కూటమి ప్రభుత్వంలో శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తున్నాం. మాకు మాకు ఎలాంటి ఇగోలు లేవు. డీఎస్పీ జయసూర్యకు సంబంధించిన నివేదిక మా వద్ద ఉంది. తగిన చర్యలు తీసుకుంటాం' అని హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పారు.

## బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి నామినేషన్

హైదరాబాద్:జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం భాజపా అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత వెంకటగిరిలోని విజయదుర్గ పోచమ్మ ఆలయంలో దీపక్ రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా షేక్‌పేట తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ వేశారు. 2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీహిల్స్ భాజపా అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నామినేషన్లకు చివరి రోజు కావడంతో అతను నామినేషన్ వేశారు.. మంగళవారం సాయంత్రంతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక నామినేషన్ల గడువు ముగిసింది. ఉప ఎన్నికల్లో పోటీకి చివరిరోజులు పెద్ద ఎత్తున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. 150కిపైగా నామినేషన్లు దాఖలవగా.. అభ్యర్థుల సంఖ్య 100 మార్క్‌ని దాటింది. మూడు గంటల తర్వాత గేటు లోపల ఉన్న వారికి మాత్రమే అధికారులు నామినేషన్లు వేసేందుకు అవకాశం కల్పించారు. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు భారీగా నామినేషన్స్ వేశారు. ఆర్ఆర్ఆర్ బాధిత రైతులు, ఓయూ నిరుద్యోగ వికాస నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల చివరిరోజున బీజేపీ తరఫున లంకల దీపక్‌రెడ్డి సైతం ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఇప్పటికే బీఆర్ఎస్ తరఫున మాగంటి సునీత, కాంగ్రెస్ తరఫున నవీన్ యాదవ్ నామినేషన్లు వేశారు. రేపటి నుంచి నామినేషన్లను రిటర్నింగ్ అధికారి సాయిరాం పరిశీలించనున్నారు. ఇక 24న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరుగనుండగా.. 14న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను ప్రకటించనున్నారు.

## ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు లక్ష్మీనాయుడు హత్యకేసు విచారణ

అమరావతి: నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన లక్ష్మీనాయుడు హత్యను ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. శాంతిభద్రతలపై సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. మంత్రులు అనిత, నారాయణ, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, కందుకూరు ఎమ్మెల్యే, ఉన్నాతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. లక్ష్మీనాయుడు హత్య ఘటన అమానవీయం, అమానుషమన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి కేసు విచారణ వేగంగా జరిగేలా చూడాలని ఆదేశించారు.గుడ్లూరు మండలం రాళ్లపాడు గ్రామం ఘటనలో చనిపోయిన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబానికి ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుని భార్యకు రెండెకరాల భూమితో పాటు రూ.5 లక్షల నగదు, ఇద్దరు పిల్లలకు రెండెకరాల చొప్పున భూమితో పాటు రూ.5లక్షల నగదు ఫిక్సిడ్ డిపాజిట్ చేయాలని ఆదేశించారు. లక్ష్మీనాయుడి పిల్లల్ని చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకుం టుందన్నారు. కారు దాడిలో గాయపడిన పవన్‌కు 4 ఎకరాలు, రూ.5లక్షల నగదు, భార్గవ్‌కు రూ.3లక్షల పరిహారం అందిస్తామని సీఎం ప్రకటించారు. లక్ష్మీ నాయుడు భార్యకు 2 ఎకరాల భూమి, 5 లక్షల నగదు పరిహారం ప్రకటించింది. లక్ష్మీ నాయుడు పిల్లలను చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం చంద్రబాబు ప్రకటించారు. కారు దాడిలో గాయపడ్డ పవన్, భార్గవ్‌లకు కూడా పరిహారం ఇవ్వనున్నారు. శాంతిభద్రతలపై సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సమీక్షలో మంత్రులు అనిత, నారాయణ సహా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.సమీక్ష సందర్భంగా కందుకూరులో జరిగిన లక్ష్మీనాయుడు హత్యను సీఎం చంద్రబాబు ఖండించారు. ఈ ఘటన అమానుషం, అమానవీయం అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. లక్ష్మీ నాయుడు హత్య కేసు నిందితులకు కఠినంగా శిక్షపడాలని ఆదేశించారు. ప్రత్యేక ట్రైబ్యునల్ ఏర్పాటు చేసి ఈ వ్యవహారంపై వేగంగా దర్యాప్తు చేయాలని మంత్రులకే చెప్పారు. కారు దాడిలో గాయపడ్డ పవన్, భార్గవ్‌కు కూడా పరిహారం అందించాలని సీఎం చెప్పారు. పవన్‌కు 4 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదుతో పాటు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని సీఎం తెలిపారు. భార్గవ్‌కు రూ.3 లక్షల నగదు, ఆసుపత్రి ఖర్చులు చెల్లించాలని ఆదేశించారు. లక్ష్మీ నాయుడు హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించారు.

## పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా

హైదరాబాద్: పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వచ్చినా పోలీస్ వెనుకడుగు వేయదని చెప్పారు. ఒకవైపు నెత్తురు చిందుతున్నా... మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ గోషామహల్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన పోలీస్ అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు సీఎం నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని సీఎం వ్యాఖ్యానించారు. ఆ బాధ్యతతోనే దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 'అక్టోబరు 21'న 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం'గా ఘనంగా నిర్వహించు కుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.విధి నిర్వహణలో వీర మరణం పొందిన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి.. తొలి ప్రతిని డీజీపీ శివధర్‌కు అందించారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇటీవల చనిపోయిన ప్రమోద్ కుటుంబానికి అన్ని విధాలుగా సాయం చేస్తాం. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇంటిస్థలం కేటాయిస్తున్నాం. పలు విభాగాల్లో మన పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. డ్రగ్స్ మహమ్మారిపై పోరాడేందుకు ఈగల్ పేరుతో బృందాలను నియమించాం. ఇటీవల అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని మిగతా మావోయిస్టులనూ కోరుతున్నానని సీఎం తెలిపారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది, తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు.గ్రేహౌండ్స్ కమాండోలు.. టి. సందీప్, వి.శ్రీధర్, ఎన్. పవన్ కళ్యాణ్‌లు సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం పొందారని చెప్పారు. అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహర్లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి.సైదులు విధినిర్వహణలో మరణించారని అన్నారు. మూడు రోజుల కింద నిజామాబాద్‌లో సీసీఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారని గుర్తుచేశారు.

## నేటినుంచి చంద్రబాబు దుబాయ్ పర్యటన

అమరావతి: నేటినుంచి మూడు రోజుల పాటు యూఏఈలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. పెట్టుబడుల సాధన కోసం యూఏఈలో ముఖ్యమంత్రి బృందం పర్యటన చేపట్టనుంది. వచ్చే నెల 14-15వ తేదీల్లో విశాఖలో జరగనున్న పార్టనర్షిప్ సమ్మిట్‌కు వివిధ సంస్థల ప్రతినిధులను చంద్రబాబు స్వయంగా ఆహ్వానించనున్నారు. మూడు రోజుల పర్యటన కోసం బుధవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి సీఎం చంద్రబాబు దుబాయ్ వెళ్లనున్నారు. 3 రోజుల్లో వివిధ అంతర్జాతీయ సంస్థల యాజమాన్యాలు, ప్రతినిధులతో వన్ టు వన్ మీటింగులకు ముఖ్యమంత్రి హజరు కానున్నారు. పారిశ్రామికవేత్తలతో పాటు యూఏఈకి చెందిన ప్రభుత్వ ప్రతినిధులతోనూ భేటీ కానున్నారు. రేపు దుబాయ్‌లో సిఐఐ రోడ్ షో కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొనున్నారు. దుబాయ్‌లో మూడవ రోజు ఎపి ఎన్÷-ఆర్టి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొనున్నారు. తొలి రోజు పర్యటనలో భాగంగా 22వ తేదీ ఐదు కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ కానున్నారు. శోభా గ్రూప్, షరాఫ్ డీజీ, ట్రాన్స్ వరల్డ్ గ్రూప్, లూథా గ్రూప్, దుబాయ్ ఫ్యూచర్ ఫౌండేషన్ సంస్థలకు చెందిన ప్రతినిధులతో రేపు సీఎం చంద్రబాబు సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. ఇండస్ట్రియల్, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్, వేర్ హౌసింగ్ సదుపాయాలు, పోర్టులు-షిప్ మేనేజ్మెంట్ వంటి రంగాల్లో పెట్టుబడులపై ఆయా సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు చర్చించనున్నారు. అంతేకాకుండా, పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం పలు ప్రాంతాలను సందర్శించనుంది. చంద్రబాబుతో పాటు దుబాయ్ పర్యటనలో మంత్రులు టిజి భరత్, బిసి జనార్ధన్ రెడ్డి, సీఎం సెక్రటరీ కార్తికేయ మిశ్రా, ఇండస్ట్రీస్ సెక్రటరీ యువరాజ్, ఏపీ ఇడీబీ సీఈఓ సాయికాంత్ వర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రి రెడ్డి పాల్గొననున్నారు. నవంబర్‌లో నిర్వహించే విశాఖ పార్టనర్షిప్ సమ్మిట్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం.. పారిశ్రామిక వేత్తలను ఆకట్టుకునేందుకు ఇప్పటికే సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో సీఎం చంద్రబాబు, నారా లోకేష్ రోడ్ షోలు నిర్వహించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమం

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



సిరివెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ దస్తగిరి బాబు, ఎస్ఐ చిన్న పీరయ్య తమ సిబ్బందితో కలిసి ఎర్రగుంట్ల జెడ్పీ హై స్కూల్‌లో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పోక్సో చట్టం, సైబర్ సేఫ్టీ, మాదక ద్రవ్యాల ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.
సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలంటే నియమ నిబంధనలు పాటించడం ఎంత ముఖ్యమో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల సీఐ , ఎస్ఐ , పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నవంబర్ 3న మున్సిపల్ కార్మికులు సమ్మెకు సిద్ధం కండి.. ఏఐటీయూసీ

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అనేక సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా నవంబర్ 3వ తేది నుండి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే మెరుపు సమ్మె నిర్వహిస్తున్నామని సమ్మె కు సిద్ధం కావాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం. రమేష్ బాబు, సీపీఐ తాలూకా కార్యదర్శి ప్రతాప్ లు పిలుపునిచ్చారు.. మున్సిపల్ కార్మికుల సమ్మె జయప్రదం పై బిసన్న అధ్యక్షతన మున్సిపల్ మేనేజర్ కు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు జరిగిన పిఆర్సి ప్రకారం వేతనాలు పెంపుదల చేయాలని, పేరిగిన జనాభా కనుగుణంగా ప్రతి మున్సిపల్ లో వర్కర్స్ ను పెంపుదల చేసి డైలీ వేజ్, పార్ట్ టైం కార్మికులను ఔట్సోర్సింగ్ కార్మికులుగా గుర్తించాలని, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని వారు కోరారు. మున్సిపల్ కార్మికుల సమస్యల మీద ఎన్నిసార్లు చర్చించిన సమస్యలు పరిష్కారం కాలేదని ఇది మాటికి ప్రభుత్వ తప్పిదమేనని ప్రభుత్వమే సమ్మెకు ప్రోత్సహించే రీతిలో సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందన్నారు. కార్మికులు చనిపోయిన వారి కుటుంబాల వారిని హౌసింగ్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో తీసుకోవాలన్నారు.. 2023 సమ్మె ఒప్పందంలో పెంచిన వేతనాలను ఏమాత్రం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కారం చేయాలని లేని యెడల నవంబర్ 3వ తేదీ నుండి సమ్మెలోకి వెళ్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.. అక్టోబర్ 23వ తేదీన మున్సిపల్ కార్యాలయాల దగ్గర ధర్నా 25వ తారీఖున బైక్ ర్యాలీలు 27 తేదీన అనంతపురం ఆర్డీ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సమ్మె జరగక మునుపే సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని లేక పక్షంలో మెరుపు సమ్మె తప్పదని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నాగరాజు,రాజు శ్రీరాం, దొరస్వామి, నరసింహుద్, చిన్న నందయ్య, శంకర్ రావ్, రాజ్, దానెమయ్య బట్టు విజయ్ పాల్గొన్నారు..

## బి.ఆర్.ఎస్ బాకీ కార్డుతో కాంగ్రెస్ గుండెల్లో గుబులు.

**బాకీ కార్డు ప్రజల బ్రహ్మాస్త్రం.మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి .**

**ఉదయం న్యూస్ వనపర్తి.**



10,11వార్డులలో(నాగవరం)నందు బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలసి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు బాకాయి పడ్డ రూపాయలను గుర్తుచేసే బాకీ కార్డులు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు బాకీ కార్డులు ఇంటింటికి పంపిణీ చేయడంతో కాంగ్రెస్ పార్టీ గుండెల్లో గుబులు పుట్టిస్తుందని అన్నారు. తమ అసమర్థపాలనను కప్పిపుచ్చుకోవడానికి నిత్యం కె.సి.ఆర్ గారిని తిట్టడమే పనిగా పెట్టుకున్నారు.వ్యక్తిగత దూషణలతో ప్రజాభిమానాన్ని పొందలేరని స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేక రోజుకో డ్రామా రేవంత్ రెడ్డి ఆడుతున్నారని దుయ్యబట్టారు.మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా బకాయి పడ్డ 50000,రైతులకు బకాయి పడ్డ76000,వృద్ధులకు వికలాంగులకు ఫించన్ల ద్వారా బకాయి పడ్డ 44000,ఆటో కార్మికులకు బకాయి పడ్డ 30000,కళ్యాణ లక్ష్మీ ద్వారా బకాయిపడ్డ తులం బంగారం నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు విద్యార్థులకు విద్యా బరోసా విద్యార్థినులకు స్కూటీలు,ధాన్యానికి 500బోనస్ ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థలలో ఓట్లు అడగాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వార్డు నాయకులు సుధాకర్ మాజీ సర్పంచ్, పెద్ద ముక్కల.రవి, నందిమల్ల.సుబ్బు, వెంకటేష్ గౌడ్, మన్యం, సత్యం, సంపత్, G హరిబాబు, మండ్ల వెంకటయ్య, మోహన్, కృష్ణయ్య, ఆంజనేయులు, రేగు రాములు, కావలి శంకర్, చంటి, అంజి, నాగరాజు మరియు.జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్, గులాం ఖాదర్ ఖాన్, ఉంగ్లం.తిరుమల్, జోహెబ్ హుస్సేన్, BRS సోషల్ మీడియా అధ్యక్షులు సునీల్ వాల్మీకి, ఉండేకోటి బాలరాజు, కోమరి రాజశేకర్, కోమరి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.


## అధిష్టానం ఆదేశిస్తే బద్వేలు తెలుగుదేశం ఇంచార్జ్ పగ్గాలు చేపడుతా

### డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

### సూర్యనారాయణ రెడ్డికి ఇంచార్జ్ పగ్గాలు ఇస్తే టిడిపిలో చేరేందుకు సిద్ధమవుతున్న బద్వేలు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివ రామకృష్ణారావు వర్గం వైసీపీలోని కొన్ని వర్గాలు

### రోజురోజుకు బలం పుంజుకుంటున్న సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



అధిష్టానం ఆదేశిస్తే బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పగ్గాలు చేపడుతాను అని డీసీసీబీ చైర్మన్ మంజూరు సూర్యనారాయణ రెడ్డి స్పష్టంచేశారు కాగా సూర్యనారాయణ రెడ్డికి ఇంచార్జ్ పగ్గాలు ఇస్తే తెలుగుదేశం పార్టీలో చేరేందుకు బద్వేలు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివరామకృష్ణ రావు వర్గం వైసీపీలోని కొన్ని వర్గాలు గా సిద్ధంగా ఉన్నట్లు
సమాచారం అలాగే తెలుగుదేశం పార్టీలోని అసమ్మతి వర్గం కూడా సూర్యనారాయణ రెడ్డి వర్గములో చెరెందుకు ఇప్పటినుంచి రంగం సిద్ధం చేసుకుంటున్నారు కాగా కడప జిల్లాలోని కొందరు కూటమి ఎమ్మెల్యేలు బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా సూర్యనారాయణ రెడ్డికి ఇవ్వాలని మద్దతు ఇచ్చినట్లు సమాచారం ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి వద్ద చెప్పినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి బద్వేల్ నియోజకవర్గం వేమలూరు గ్రామానికి చెందిన సూర్యనారాయణ రెడ్డి రాజకీయ రంగ ప్రవేశం తెలుగుదేశం పార్టీలోనే జరిగింది దాదాపు 35 సంవత్సరాలుగా ఆ పార్టీలోనే కొనసాగుతున్నారు ఎన్నో సేవా కార్యక్రమాలు ఆయన చేశారు ఇప్పటికీ చేస్తూనే ఉన్నారు తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడంలో ఆయన మొదటినుంచి క్రియశిల పాత్ర పోషిస్తున్నారు ఇది ఎవరు కాదని సత్యం ఇటువంటి వ్యక్తికి బద్వేలు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ పగ్గాలు అప్పగించాలని పార్టీ అధిష్టానం యోచిస్తుంది తెలుగుదేశం పార్టీలోనూ ఇదే చర్చ కొన్ని రోజులుగా జరుగుతుంది గడచిన ఐదు అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఓటమి చెందారు ఒకప్పుడు బద్వేల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉండేది దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి జీవించి ఉన్నంతకాలం బద్వేల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీకి ఎదురు లేదు ఆయన చనిపోయిన తర్వాత ఆయన ఏకైక కూతురు విజయమ్మ ఉప ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించారు అదే తెలుగుదేశం పార్టీకి బద్వేల్ అసెంబ్లీలో చివరి విజయం ఆ తర్వాత జరిగిన ప్రతి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించలేకపోయారు ఇది కూడా పార్టీ అధిష్టానం గుర్తించింది బద్వేల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు రితేష్ రెడ్డి ఉన్నారు విజయమ్మ రితేష్ రెడ్డి బద్వేల్ నియోజకవర్గం లో పార్టీని నడిపిస్తూ ఉంటారు బద్వేల్ అసెంబ్లీ అంటేనే వీరారెడ్డి గుర్తుకొస్తారు 2001 ఎన్నికల ముందు వరకు బద్వేలు అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తూ వచ్చింది ఇప్పుడు నియోజవర్గం వైసీపీకి వన్ సైడ్ అయింది కేవలం తెలుగుదేశం పార్టీ తప్పిదాలు ముఖ్య నేతల కుల పిచ్చి అహంకారం కారణంగానే తెలుగుదేశం పార్టీ సాంప్రదాయ ఓట్లను పోగొట్టుకుంది అంతేగాక బద్వేలు తెలుగుదేశం పార్టీలో భజన బృందాల బెడద ఎక్కువగా ఉంది కనీసం 10 ఓట్లు కూడా పార్టీకి సంపాదించే లేని మినీ నాయకులు కొందరు ముఖ్య నాయకులను అంటిపెట్టుకొని తమ పనులు చూసుకుంటారు ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం గుర్తించినట్లు సమాచారం ఇప్పుడు పార్టీ దిద్దుబాటు చర్యలు చేపట్టినట్లు సమాచారం ఇందులో భాగంగానే రితీష్ రెడ్డి సూర్యనారాయణ రెడ్డి పేర్లు ఐ వి ఆర్ సర్వే ద్వారా చేస్తున్నట్లు సమాచారం ఇందులో ఎక్కువ శాతం సూర్యనారాయణ రెడ్డి వైపు మొగ్గు చూపినట్లు తెలిసింది జిల్లా పార్టీ వర్గాలు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నాయి ఇంచార్జ్ మార్చుకపోతే తెలుగుదేశం పార్టీ బద్వేలు అసెంబ్లీలో మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని సూచనలతో
కూడిన హెచ్చరికలు చేస్తున్నాయి

## బస్తీ దవాఖానలకు సుస్తీ చేసింది.బస్తీ దవాఖానను సందర్శన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**ఉదయం న్యూస్ వనపర్తి**



జూబ్లీహిల్స్ లోని కార్మిక నగర్ బస్తీ దవాఖానను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎమ్మెల్యే మాణిక్ రావు ఎం.ఎల్.సి తక్కెళ్ళ.రవీంద్ర,మాజీ ఎం.ఎల్.ఏ వినయ్ భాస్కర్ తో కలసి ఆకస్మికంగా సందర్శించారు. దవాఖానాలోని వసతులను,రోగుల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . కెసిఆర్ హయాములో వైద్యాన్ని కార్పొరేట్ స్థాయిలో ప్రజలకు అందేశామని నేడు బస్తీ దవాఖానలు కనీస వసతులు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని దీనికంతటికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యం కారణమని అన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వకుంటే వాళ్ల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. అవినీతి మీద ఉన్న శ్రద్ధ ప్రజల ఆరోగ్యం మీద ప్రభుత్వానికి లేదని విమర్శించారు. కార్యక్రమంలో భీమయ్య, విజయ్, మధుసూదన్ రెడ్డి, శశి రెడ్డి, చిట్యాల రాము, పాతపల్లి గోవిందు, కావేటి గోపి, నారాయణ, చందు నాయక్, బాలరాజ్ అన్న, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ నరకాసుర హైడ్రో భూతాన్ని దానం చేసిన ఆదివాసులు.

### హైడ్రోపోల్వోజిట్ భూతాన్ని తరిమికొడతాం

### గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్.

**అరకులోయ ఉదయం న్యూస్,**



రాష్ట్ర కూటమి ప్రభుత్వం బడా కార్పొరేట్ నవయుగ ,అధాని ,శిరిడి సాయి ఎలక్ట్రికల్, మెగా కంపెనీలతో చేసుకున్న హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందాలు జారీచేసిన జీవో నెంబర్ 51, 13 ,2 తక్షణమే రద్దు చేయాలని కార్పొరేట్ నరకాసుర హైడ్రో పవర్ ప్రాజెక్ట్ భూతం దిష్టిబొమ్మను అరకులోయ మండలం తాంగులగూడ, ఒల్దిపనస గ్రామల్లో ఆదివాసీ గిరిజన సంఘం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు జిల్లాలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం బడా కార్పొరేట్ నవయుగ ,అదానీ ,శిరిడి సాయి ఎలక్ట్రికల్ ,మెగా కంపెనీలతో ఒప్పందం చేస్తుందని ఏకపక్షంగా ఆదివాసుల ఆమోదం లేకుండా జీవో నెంబర్ 51 ,13 ,2 జారీ చేసిందని ఆదివాసులకు జల సమాధి చేసే హైడ్రోపోవర్ ప్రాజెక్టు నిర్మాణం రద్దు చేయాలని దీపావళి పండుగను పురస్కరించుకొని కార్పొరేట్ నరకాసుర హైడ్రోపోవర్ ప్రాజెక్టు భూతాన్ని దహనం చేయడం జరిగిందని ఆదివాసులు ముక్తకంఠంతో హైడ్రో పవర్ ప్రాజెక్టు ఒప్పందాలు,జారీ చేసిన జీఓలు రద్దు చేయాలని గత రెండు నెలల నుండి ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం బడా కార్పొరేట్ కంపెనీలకు అటవీ పర్యావరణ అనుమతులు ఆగమేఘాల మీద ఏకపక్షంగా ఇచ్చారని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఆదివాసులకు మాయమాటలు చెప్పి మోసగించారని అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రభుత్వ యంత్రాంగం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సమగ్ర ప్రణాళిక కమిటీ పేరుతో ఆదివాసుల భూములు అడవులు సర్వేలు చేస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు.
హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందాలు జారీ చేసిన జీఓలు రద్దు చేయాలని ఈనెల 24న చలో కలెక్టరేట్ పాడేరు కార్యక్రమంలో ఆదివాసి ప్రజానీకం వేలాదిక తరలిరావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు కిల్లో జగన్నాథం కొర్రా మగ్గన్న తాంగుల హరి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ ఇరగాయ పంచాయితీ కన్వీనర్ బురిడీ నర్సింగరావు రవికుమార్ రాజు మహిళలు పాల్గొన్నారు

## పురమిత్ర యాప్ ను సద్వినియోగం చేసుకోండి: నగర పంచాయతీ కమిషనర్

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



పురమిత్ర యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని బేతంచర్ల నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్ తెలియజేశారు. మంగళవారం నాడు బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయంలో మెప్మా సిబ్బంది, సానిటరీ మేస్త్రీలు, సచివాలయ సిబ్బందికి ఈ యాప్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాప్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందని ప్రజల సౌకర్యార్థం ఈ యాప్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ యాప్ ను నిర్వహిస్తుందని పురమిత్ర యాప్ లో చెల్లింపులు వివిధ రకాలైన ఫిర్యాదుల కొరకు ఈ అప్ ను ఉపయోగించుకోవాలని ఆయన సందర్భంగా తెలియజేశారు.

## రాష్ట్ర అభివృద్ధి కనిపించడం లేదా- టిడిపి

**నందవరం(ఉదయం న్యూస్ )**



తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలంలో అభివృద్ధికి తిరుగులేదనీ నిరూపించిన నాయకుడు సియం చంద్రబాబు అని టిడిపి మండల అధ్యక్షులు కాసిం వలి అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలతో కూటమి దూసుకుపోతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వము ఏర్పడినప్పటి నుండి ఎన్టీఆర్ భరోసాను రూ. 4వేలు పెంచి ఇచ్చిందన్నారు. అదే విధంగా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకం కింద అందరి విద్యార్థులకు తల్లికి వందనం పథకం ను వ రి్ ం ఎ జ య ు డ ం జరిగిందన్నారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ మొదటి విడుత కింద ఎంత మంది రైతులు ఉంటే అంత మంది రైతులకు అన్నదాత సుఖీభవ డబ్బులు వేయడం జరిగిందన్నారు. అలాగే ఇంటిలో ఉన్న మహిళలకు సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరిగిందనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏ కార్డు ఉన్న రాష్ట్రంలో ఎక్కడికైనా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. పక్క రాష్ట్రంలో జిల్లాకే పరిమితయితే సీఎం చంద్రబాబు నాయుడు ఏకంగా రాష్ట్ర మొత్తం తిరిగిందుకు మహిళలకు స్త్రీ శక్తి పథకం అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా మత్స్యకారులకు ఆర్థిక సాయం చేయడం జరిగిందనీ, ఆలయాల్లో ధూప నైవేద్యాలు కోసం అర్చకులకు కనీస వేతనము రూ. 15, 000 పెంచడం, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా మన మసీదుల్లో ఇమాములకు 10000, మోసంలకు 5000 ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని చేనేతలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించిన ఘనత సీఎం చంద్రబాబుకి దక్కిందని, ఎమ్మిగనూరు, కోడుమూరు లో చేనేతను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి కృషితో టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. అలాగే అన్న క్యాంటీన్ల అన్న క్యాంటీన్ ద్వారా 5 రూపాయలకే భోజనం అందించడం జరుగుతుందని, నిరుపేదలను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలాలను ప్రజలకు అందించాలని ఎమ్మెల్యే బీవీ కృషి చేస్తున్నారని, యూరియా కొరత రాకుండా ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుని యూరియా కొరత లేకుండా ఎమ్మెల్యే కృషి చేశారన్నారు. అలాగే ప్రస్తుత కాలం డ్రోన్లు ఉపయోగం ఉండడంతో రూ. 8లక్షల సబ్సిడీతో ఎమ్మెల్యే బివి రెండు డ్రోన్లు అందించడం జరిగిందన్నారు. ప్రజల కోరిక మేరకు నూతనంగా నందవరం మండలంలో నాలుగు పంచాయతీలు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు నాయకులు కోరడంతో ప్రతిపాదనలకు ఎమ్మెల్యే సిద్ధం చేశారన్నారు. రాష్ట్రం ఎంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఉద్యోగస్తులు కోరిక మేరకు ఒక డిఏను దీపావళి కానుకగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. వైసిపి ఐదేళ్ల ఆర్థిక విధ్వంసం నుండి ఇప్పుడిప్పుడే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుని చూసి ఓర్వలేకే సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా పని పాట లేకుండా చాలా పోస్టులు పెడుతున్నారని, అలాంటి వాళ్లను నమ్మే స్థితిలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామకృష్ణ రెడ్డి, ఉదయ్ గౌడ్, సత్యారెడ్డి, సామెల్, షరీఫ్, గోపాల్, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం మానకొండూరు మండలంలోని వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ల్యాబ్, మెడిసిన్ స్టోర్స్, వ్యాక్సిన్లు నిల్వ చేసే గది, లేబర్ రూమ్, వార్డులు పరిశీలించారు. ఆసుపత్రిలోని పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్య సేవల గురించి పీహెచ్ సీ వైద్యాధికారి సాయి ప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళ వైద్య పరీక్షల వివరాలు అడిగారు. నూరు శాతం మందికి వైద్య పరీక్షలు పూర్తిచేయాలని అన్నారు. స్క్రీనింగ్ పూర్తయి ఆరు నెలలు గడిచిన మహిళలకు మరో దఫా వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు చేయించుకునేలా గర్భిణీలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి ప్రతినెలా ఉచిత మందులు అందజేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు ఉంటాయని విషయాన్ని వారికి తెలియజేయాలని అన్నారు. ఆవరణలో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు లేకుండా ఆస్పత్రి పరిసరాలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. వారి వెంట డీఎంహెచ్ఓ వెంకటరమణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, వైద్యులు సాయి ప్రసాద్, వెంకటేష్,తహసీల్దార్ విజయ్ తదితరులు ఉన్నారు.

ఉదయం న్యూస్

# సమాజ సంరక్షకులు పోలీసులు:

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని ఉండే ఒకే ఒక్కరు పోలీస్.. ప్రపంచమంతా నిద్రలో ఉంటే వీరు శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించిన పోలీసు అమరవీరులు ఎందరో.? ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత.

పోలీసులుగా బాధ్యత: నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం.

అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల దినం. గతంలో ప్రపంచాన్ని అంతా అతలాకుతలం చేసిన కరోనా గత్తర కాలంలో పోలీసుల సేవలు మరువలేం.మన కాళ్లు బయటకు రాకుండా..నిత్యం శ్రమిస్తూ అనేక మంది ఆ మహమ్మారి కరోనా కాటుకు బలైనారు. పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు. ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం.

అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందు ఉంటారు ప్రతి ఒక్కరూ ప్రతీ అవసరానికీ సాయం కోరేది పోలీసులనే. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు.శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్లను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. నిద్రాహారాలు మాని డ్యూటీలు చేసే పోలీసులంటే అటు అధికారులకు, ఇటు సమాజానికి చిన్నచూపే.. సమయపాలన లేని విధులు, పై అధికారులతో తిట్లు, జనంతో ఛీత్కారాలు..ఇలా ఎన్నోసమస్యలను ఎదుర్కొంటున్నారు. అనేక సమస్యలు, ఒత్తిడులు ఎన్ని ఎదురైనా సమాజమనే కుటుంబాన్ని రక్షించడానికి నిరంతరం సూర్యునిలా కృషి చేస్తున్న పోలీసులకు కృతజ్ఞతలు.. వారిని గౌరవించడం మనందరి బాధ్యత... జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

# 50% సబ్సిడీతో నాణ్యమైన విత్తనపు శనగలను రైతులకు వెంటనే అందించాలి.

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం( ఏఐకేఎస్)**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



2025 న జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ కి 50% సబ్సిడీతో శనగలను వెంటనే ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు మంగళవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవి. సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్ లు మాట్లాడుతూ కడప జిల్లా ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, కమలాపురం నియోజకవర్గాలలో ఈ రబీ సీజన్లో 2 లక్షల ఎకరాలలో శనగ పంట వేయడానికి రైతులు సిద్ధంగా ఉన్నారని, రైతులకు ఇప్పటివరకు రాయితీతో కూడిన శనగలను ఇవ్వకపోవడం డబుల్ ఇంజన్ సర్కార్గా చెప్పుకునే కూటమి ప్రభుత్వానికి వ్యవసాయం పైన ఏ విధమైన శ్రద్ధ ఉన్నదో అర్ధమవుతా ఉన్నదని, రైతుల పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గా వ్యతిరేకిస్తున్నామని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం రబీ సీజన్లో రైతులకు కావలసిన శనగలు, మినుములు, నువ్వులు , ఇతర అన్ని రకాల విత్తనములను 50 శాతం సబ్సిడీతో అందించాలని, జిల్లాకు కేటాయించిన 37,641 విత్తనపు శనగలు రైతులకు ఏమాత్రం సరిపోవని, రైతులు ప్రైవేట్ వ్యాపారుల దగ్గర నాసిరకం విత్తనాలను కొని నష్టపోకుండా చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన, జిల్లా అధికార యంత్రాంగం పైన, వ్యవసాయ అధికారుల పైన ఎంతైనా ఉందని, జిల్లాకు కేటాయించిన విత్తనపు శనగలు ఏమాత్రం సరిపోవని ప్రస్తుత కేటాయింపుకు సమానంగా అదనపు కేటాయింపు శనగలు జిల్లాకు వస్తే తప్ప రైతులకు సరిపోవని, రైతులకు అవసరమైనంత మేరకు 50 శాతం సబ్సిడీతో శనగలను, ఇతర విత్తనాలను, ఎరువులను అందించాలని రైతుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పోరాటాలకు, ఆందోళనలకు సిద్ధమని హెచ్చరిస్తూ వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈ. బాల చంద్రయ్య నాయుడు, జిల్లా సమితి సభ్యులు ఎల్. విజయ భాస్కర్ రెడ్డి, కె. మహేశ్వర్ రెడ్డి పాల్గొనడం పాల్గొనడం జరిగింది.

# శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం



**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారికి నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి మంగళ వారం,శుక్రవారం, ఆదివారం రోజున శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి గుడి చుట్టూ ఊరేగింపుగా రథోత్సవంను దేవాదాయ శాఖ కమిషనర్ రామ చంద్రమోహన్ ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్య చారి అన్నారు. మంగళవారం ఉభయ దాతలైనా నెల్లూరు జిల్లా గుడ్లూరు వాస్తవ్యులు డేగ సుబ్బారావు వారి ధర్మపత్ని పద్మ,మరియు భక్తుల మధ్య,రథోత్సవంను నిర్వహించాము,దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకే మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి అమ్మవారి రథోత్సమును నిర్వహిస్తూన్నమని ఈ అవకాశాన్ని భక్తులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమం లో పవన్ పూజారి, పూజారి మిథున్,సిబ్బంది గురుప్రసాద్, చిన్న సుబ్బారాయుడు,భక్తులు తది తరులు పాల్గొన్ని రథోత్సవంను జయపదం చేశారు.

# పుష్పగిరిలో అరుదైన శివలింగం ....





**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



వైయస్సార్ కడప జిల్లావల్లూరు మండలంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశీ,పంచనదీ క్షేత్రం పుష్పగిరి శ్రీ వైద్యనాథ స్వామి ఆలయానికి పడమర వైపు అర కిలో మీటర్ దూరంలో అరుదైన శివలింగాన్ని గుర్తించి, వెలుగులోకి తెచ్చినట్టు మైదుకూరుకు చెందిన రచయిత,చరిత్రకారుడు

బొమ్మిశెట్టి రమేష్ మంగళవారం మీడియాకు తెలిపారు. సాధారణంగా శివాలయాలలో పానవట్టంపై శివలింగం మాత్రమే ఉంటుందని కానీ ఈనాగేశ్వరాలయంలో పానవట్టం పై శివలింగాన్ని ఒక సర్పం చుట్టుకున్నట్లు ఆనాటి శిల్పకారులు చెక్కటం ప్రత్యేకతన్నారు. ఈ శివలింగం చిత్రీకరించడానికి శ్రీకాళహస్తీశ్వరడు ప్రేరణని తెలిపారు.ఆలయం ప్రస్తుతం శిథిలావస్థకు చేరిందని చెప్పారు. త్రిశాఖ ద్వార బంధంలో పైన గజలక్ష్మి ఉందన్నారు. సాధారణంగా శివద్వారపాలకులుగా నంది, మహాకాల లేక దిండి,ముండి ఉంటారని, కానీ ఇక్కడ ఇద్దరు స్త్రీలు శివ ద్వార పాలకులు గంగా, యమునా గా ఉండడం విశేషమని వివరించారు.కుడి ద్వారా శాఖలో శివ మహిళాద్వారపాలకురాలు నడుము కొద్దిగా వంచి వైశాక స్థాన భంగిమలో ఉందని, కుడి చేతిలో పుష్పాన్ని ,ఎడమచేతిని నడుము పైన ఉంచినట్లుగా ఆనాటి శిల్పులు చిత్రీకరించారని వివరించారు. చెవిలోలాకులు చాలా పెద్దవిగా, చేతులకు కాళ్లకు కడియాలు, మేఖల, నడుము నుంచి పాద కడియాల వరకు అందమైన వస్త్రాభరణం, శిరస్త్రికం,

గ్రీవేయహారం వక్షస్థలి వరకు ఉందని తెలిపారు. ఎడమ ద్వారబంధ శాఖలో శివ మహిళ ద్వారపాలకురాలు సమపాదాసనంలో నిలబడి ఉన్నట్లు, ఎడమ చేతిని వదులుగా ఉంచినట్లుగా ఆనాటి శిల్పులు అద్భుతంగా చిత్రీకరించారని చెప్పారు.పుష్పగిరి శిల్ప పరిశోధనలో భాగంగా ఈ ఆలయం గురించి శ్రీ వైద్యనాథ స్వామి ఆలయ ప్రధానార్చకులురాజేష్ తనకు చెప్పారని వివరించారు. దీంతో ఉన్నపలంగా అర్చకుడితో కలిసి ఈ ఆలయాన్ని సందర్శించి పరిశోధించానని రమేష్ తెలిపారు.ఆనాడు ఇటుకలతో కట్టిన గర్భగుడి పడిపోయి శిథిలావస్థకు చేరిందని, ఇంతటి చారిత్రక విశిష్టత కలిగిన ఈ ఆలయాన్ని పునః ప్రతిష్టించి పూర్వ వైభవం తీసుకురావాలని ఆయన కోరారు.ఈ నాగేశ్వరాలయం 16వ శతాబ్దానికి చెందినదని ప్రముఖ స్తపతి, వాస్తు శిల్ప వాచస్పతి డాక్టర్

ఈమని శివనాగిరెడ్డి స్పష్టం చేశారని ఆయన వెల్లడించారు.

# వనపర్తి జిల్లా వనపర్తి పట్టణంలో మబ్బుగుటలు మాయం మైనింగ్ రెవెన్యూ శాఖ అవినీతే కారణం అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



అభివృద్ధి మాటున విధ్వంసం. మబ్బుగుట్టలు మాయం.. మాయం....మాయం.... సంవత్సరన్నర కాలంగా జరుగుతున్న మట్టి దోపిడీ.... కోట్ల రూపాయల ప్రజాధనం లూటి.... అపే వారు లేరా? అవినీతిమయంగా మైనింగ్, రెవెన్యూ శాఖ.అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్ వనపర్తి. ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ, వనపర్తి లో పీర్ల గుట్ట వెనకాల మబ్బు గుట్టలను మట్టి బకాసురులు మొత్తానికి.. మొత్తం దోచుకెళ్లారు, గత సంవత్సర కాలంగా పలు పత్రికలు వార్తలు రాస్తున్నా, ప్రజా సంఘాలు ఫిర్యాదు చేసినా... దున్నపోతుల మీద వర్షం పడ్డట్లు సంబంధిత అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోవడం లేదు, సరి కదా అభివృద్ధి కోసం అంటూ నీతులు వల్లిస్తున్నారు తప్ప... నీలువరించడం లేదు. మైనింగ్ ఏ.డి దాని రాయల్టీ ఎక్కడ కట్టారు ఎంత కట్టారో ప్రజలకు వివరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఈరోజు కొందరు ప్రజలు తమ కాలనీలో వర్షంతో మట్టి రోడ్లు కొట్టుకుపోయాయి మట్టి కావాలి అని, రాయల్టీ ఎంత కట్టాలో చెప్పాలి అని అడిగితే రూల్స్ ఒప్పుకోవు అన్నారు. మరి దోపిడీ అయితుంది కదా అని మైనింగ్ డీ.డిని అడిగితే, రెవెన్యూ శాఖ పైకి నెపం నెట్టి ఫోన్ పెట్టేశారు. దీన్నిబట్టి లోలోపల లంచాలు తింటూ గుట్టలు మాయం

చేస్తున్నారు తప్పితే, ప్రభుత్వ ఆదాయానికి మాత్రం గండి కొడుతున్నారు. లంచాలతో పాటు నెలకు టాంచన్ గా జీతాలు తీసుకుంటున్నారు తప్ప ఎవ్వరూ ఏ పని సక్రమంగా చేయడం లేదని తెలుస్తుంది. ఇందులో ఎమ్మార్వో ని పోలీసులను బాధ్యులను చేసి మాట్లాడుతున్న డిడి వారే సమాధానం చెప్పాలి.

# పేదలకు కార్పొరేట్ వైద్య సేవలను జగన్మోహన్ రెడ్డి ఎందుకు అడ్డుకుంటున్నారు?

**గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు**

**మంగళగిరి, ఉదయం న్యూస్, అక్టోబర్ 21:**



కూటమి ప్రభుత్వం పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మించి, పేదలకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తెస్తుంటే, వైసీపీ దీనిపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం ద్వారా రాష్ట్ర విద్యార్థులకు 220 అదనపు మెడికల్ సీట్లు, అందులో 110 సీట్లు పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో అందుబాటులోకి తెస్తోందని తెలిపారు. జగన్ విధానాల వల్ల కాలేజీల నిర్మాణానికి 10 సంవత్సరాలకు పైగా సమయం పడితే, కూటమి పీపీపీ విధానం ద్వారా కేవలం రెండేళ్లలో 1750 మెడికల్ సీట్లను అందుబాటులోకి వస్తాయని, ఈ విధానంలో ప్రభుత్వ నిబంధనలు, రిజర్వేషన్లు పూర్తిగా పాటించబడతాయని తెలిపారు. పీపీపీ విధానం ద్వారా పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, కానీ జగన్మోహన్ రెడ్డి ఈ సేవలను పేదలకు చేరకుండా అడ్డుకోవడం దారుణమని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. వైసీపీ తమ పాలనలో ఒక్క మెడికల్ కాలేజీనైనా నిర్మించిందా అని ప్రశ్నిస్తూ, ఖర్చు చేసిన నిధులు కేంద్రం నుంచి వచ్చినవేనని ఆయన ఎద్దేవా చేశారు. జీఓ 107, 108, 133 ద్వారా జగన్ ప్రభుత్వమే ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 50% సీట్లను ప్రైవేటీకరించిందని, కూటమి ప్రభుత్వం కొత్తగా ఎలాంటి ప్రైవేటీకరణ చేయడం లేదని స్పష్టం చేశారు. పీపీపీ కాలేజీలు 33 ఏళ్ల తర్వాత పూర్తిగా ప్రభుత్వ స్వాధీనంలోకి వస్తాయని తెలిపారు. 45 ఏళ్ల సుదీర్ఘ అనుభవం గల విజనరీ నాయకుడు చంద్రబాబు, హైదరాబాద్, సైబరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చినట్లే, ఆంధ్రప్రదేశ్‌ను ఉన్నత స్థాయికి తీసుకెళ్తారని తెలిపారు. ఎన్డీయే అధికారంలోకి వచ్చిన తర్వాత, లోకేష్ ఆధ్వర్యంలో పరిశ్రమలు, ఐటీ కంపెనీలు రాష్ట్రానికి వస్తున్నాయని, దేశంలో ఏ రాష్ట్రమూ సాధించలేని భారీ పెట్టుబడులను లోకేష్ సాధించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గూగుల్ డేటా సెంటర్ లక్షలాది విద్యార్థులకు ఉపాధి అవకాశాలను అందిస్తుందని, ఇతర రాష్ట్రాలు గూగుల్‌ను తీసుకురాలేకపోయామని ఆవేదన చెందుతుంటే, వైసీపీ నాయకులు దీన్ని జీర్ణించుకోలేక నీచ వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు. గూగుల్ రాష్ట్రానికి వచ్చిందా లేదా అని సీఈఓ సుందర్ పిచాయ్ స్వయంగా చెప్పాలని వైసీపీ కోరడం అవివేకమని తెలిపారు. ఒకవైపు గూగుల్ రాలేదని, మరోవైపు దాని వల్ల పర్యావరణం దెబ్బతింటుందని వైసీపీ వాదనలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పర్యటనల కోసం వందలాది చెట్లను నరికినప్పుడు పర్యావరణం దెబ్బతినలేదా అని ప్రశ్నించారు.

వైసీపీ 5 ఏళ్లలో ఒక్క ప్రాజెక్టూ తీసుకురాలేకపోయిందని, ఉన్న ప్రాజెక్టులను కూడా నాశనం చేసిందని దుయ్యబట్టారు. జాకీ, అమర్ రాజా సంస్థలు రాష్ట్రం విడిచి వెళ్లిపోయాయని, కియా సంస్థను బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర యువత భవిష్యత్తును ఫిష్, మటన్ మార్కెట్లకు వైసీపీ పరిమితం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

వైసీపీ ప్రజాధనాన్ని పార్టీ కార్యాలయాలకు రంగులు వెయ్యడానికి, వృథా చేసిందని, పర్యావరణాన్ని పట్టించుకోకుండా రుషికొండలో భవనం నిర్మించిన జగన్, మెడికల్ కాలేజీలను మాత్రం నిర్మించలేకపోయాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ స్కాంలో తాడేపల్లిపై ఆధారాలు చూపిస్తుండగా, దృష్టి మళ్లించేందుకు కల్తీ మద్యం కథను వైసీపీ సృష్టించిందని తెలిపారు. నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం రాళ్లపాడులో ఆర్థిక లావాదేవీలు, వ్యక్తిగత కక్షల వల్ల జరిగిన హత్యను కులాలతో ముడిపెట్టి, వైసీపీ విష ప్రచారం చేస్తూ ప్రజలను రెచ్చగొడుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ఒక రాజకీయ పార్టీ కాదు, అది రాక్షస సమూహమని తీవ్రంగా దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పట్టి పీడించిన ఒక భూతాన్ని తరిమికొట్టామని ఆనందోత్సవాలతో ప్రజలు ఘనంగా దీపావళి పండుగ జరుపుకున్నారని తెలిపారు. వైసీపీ స్వభావంలో విధ్వంసం ఉందని, అధికారంలో ఉన్నా, లేకపోయినా, వారి ధోరణి నాశనకారిగానే ఉంటుందని, ఈ విధ్వంస వ్యాధి రాష్ట్రాన్ని మళ్లీ ఆక్రమించకుండా ప్రజలు కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


# వనపర్తి జిల్లా వనపర్తి పట్టణంలో మబ్బుగుటలు మాయం మైనింగ్ రెవెన్యూ శాఖ అవినీతే కారణం అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**

అభివృద్ధి మాటున విధ్వంసం. మబ్బుగుట్టలు మాయం.. మాయం....మాయం.... సంవత్సరన్నర కాలంగా జరుగుతున్న మట్టి దోపిడీ.... కోట్ల రూపాయల ప్రజాధనం లూటి.... అపే వారు లేరా? అవినీతిమయంగా మైనింగ్, రెవెన్యూ శాఖ.అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్ వనపర్తి. ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ, వనపర్తి లో పీర్ల గుట్ట వెనకాల మబ్బు గుట్టలను మట్టి బకాసురులు మొత్తానికి.. మొత్తం దోచుకెళ్లారు, గత సంవత్సర కాలంగా పలు పత్రికలు వార్తలు రాస్తున్నా, ప్రజా సంఘాలు ఫిర్యాదు చేసినా... దున్నపోతుల మీద వర్షం పడ్డట్లు సంబంధిత అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోవడం లేదు, సరి కదా అభివృద్ధి కోసం అంటూ నీతులు వల్లిస్తున్నారు తప్ప...





నీలువరించడం లేదు. మైనింగ్ ఏ.డి దాని రాయల్టీ ఎక్కడ కట్టారు ఎంత కట్టారో ప్రజలకు వివరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈరోజు కొందరు ప్రజలు తమ కాలనీలో వర్షంతో మట్టి రోడ్లు కొట్టుకుపోయాయి మట్టి కావాలి అని, రాయల్టీ ఎంత కట్టాలో చెప్పాలి అని అడిగితే రూల్స్ ఒప్పుకోవు అన్నారు. మరి దోపిడీ అయితుంది కదా అని మైనింగ్ డీ.డిని అడిగితే, రెవెన్యూ శాఖ పైకి నెపం నెట్టి ఫోన్ పెట్టేశారు. దీన్నిబట్టి

లోలోపల లంచాలు తింటూ గుట్టలు మాయం చేస్తున్నారు తప్పితే, ప్రభుత్వ ఆదాయానికి మాత్రం గండి కొడుతున్నారు. లంచాలతో పాటు నెలకు టాంచన్ గా జీతాలు తీసుకుంటున్నారు తప్ప ఎవ్వరూ ఏ పని సక్రమంగా చేయడం లేదని తెలుస్తుంది. ఇందులో ఎమ్మార్వో ని పోలీసులను బాధ్యులను చేసి మాట్లాడుతున్న డిడి వారే సమాధానం చెప్పాలి.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# కొత్తపల్లి మండలంలో దుద్యాల గోకవరం హై స్కూల్ నందు అవగాహన కార్యక్రమం

**ఆత్మకూర్ ఉదయం న్యూస్ ప్రతినిధి**



ICDS ఆధ్వర్యంలోకొత్తపల్లి మండలం దుద్యాల హై స్కూల్, గోకవరం హై స్కూల్ నందు బాలికలకు మీటింగ్ జరపడమైనది, ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ బాలల హక్కుల పర్యవేక్షణ, లింగ సమానత్వం, సైబర్ నేరాలు, క్యూబెర్ భద్రత, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిగత పరిశుభ్రత పైన అవగాహన కల్పిస్తూ బాలికలకు, S.A కాంపిటీషన్ ఎగ్జామ్ నిర్వహించడమైనది. మరియు ప్రథమ ద్వితీయ బహుమతులు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమానికి దుద్యాల హెడ్మాస్టర్ ఏ సుబ్బారెడ్డి, స్కూల్ టీచర్ లు కృష్ణమోహన్, రాఘవేంద్ర, గోకవరం హెడ్మాస్టర్, సుబ్బరాయుడు, స్కూల్ టీచర్లు విజయలక్ష్మి, వెంకటస్వామి , మరియు అంగన్వాడి కార్యకర్తలు రాజమ్మ,A . లక్ష్మీదేవి,పద్మావతి, లైసెమ్మ, శ్రావణి, p.లక్ష్మీదేవి ,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల డిమాండ్లపై సీఎం స్పందన హర్షణీయం APNGGOs

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



దీపావళి కానుకగా నవంబర్ నెల నుంచి ఒక డిఏను విడుదల చేయడం, 60 రోజుల్లో హెల్త్ కార్డుల వ్యవస్థను సక్రమంగా నడిపించేందుకు కమిటీని ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించడం, ఆర్టీసీ ఉద్యోగుల ప్రమోషన్‌లపై వారం రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల ఏపీ ఎన్జీవోస్ మరియు ఏపీ జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దీపావళి పండుగకు ముందే ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించడం, ముఖ్యమంత్రితో మరియు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో జరిగిన స్నేహపూర్వకమైన, గౌరవప్రదమైన, హుందాతన చర్చలు ం దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో జరగడం ం సంతోషదాయకమని వారు పేర్కొన్నారు.చైల్డ్ కేర్ లీవ్‌పై ముఖ్యమంత్రి చేసిన ప్రకటన మహిళా ఉద్యోగుల్లో ఆనందాన్ని నింపిందని తెలిపారు.హెల్త్ కార్డుల విషయంలో ప్యాకేజీ రేట్లు పెంచడం, జిల్లా ఆస్పత్రుల్లో చికిత్స పరిమితిని ?50,000 నుండి ?1,00,000కి పెంచడం, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ నేరుగా ట్రస్ట్ ఖాతాలో జమయ్యేలా చూడటం, వైద్య సేవల సీలింగ్‌ను ?2 లక్షల నుండి ?5 లక్షల పైబడేలా పెంచడం, అలాగే ఆరోగ్యశ్రీ (%జునూ%) విధానాన్ని ఇన్సూరెన్స్ మోడల్‌గా మార్చే అవకాశాలను పరిశీలించాలని కమిటీకి ఆదేశించడం ం ఇవన్నీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ముఖ్యంగా పెన్షనర్లలో ఆనందాన్ని కలిగించే నిర్ణయాలుగా పేర్కొన్నారు.ఉద్యోగ సంఘాలు, ఎన్‌జీవో హోమ్‌లను గతంలో మాదిరిగానే ప్రాపర్టీ టాక్స్ నుంచి మినహాయించడం, అలాగే చెల్లించవలసిన బకాయిలను రద్దు చేయడం కూడా హర్షణీయమని తెలిపారు.దీపావళికి ముందే ఉద్యోగ సంఘాల డిమాండ్లపై ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేయాలని పట్టుబట్టి, ఆ సమావేశాన్ని సాధించగలిగిన ఏపీ జేఏసీ అధ్యక్షులు శ్రీ విద్యాసాగర్ గారు, ప్రధాన కార్యదర్శి శ్రీ డి.వి. రమణ గారికి ఉద్యోగ సంఘాల తరపున అభినందనలు తెలిపారు.

# సమస్య పరిష్కారం

**వనపర్తి జిల్లా వనపర్తి పట్టణంలో వల్లబ్ నగర్ కాలనీవాసుల మంచినీటి సమస్య పరిష్కారం కొరకై కృషి చేస్తున్నందుకు వార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్ తిరుమల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు**

**ఉదయం న్యూస్ వనపర్తి**



వల్లబ్ నగర్ 33 వ వార్డులో గత నెల రోజులు గా బుగ్గ స్వామి ఇంటి లైన్ మంచినీటి సమస్య ఉన్నదని వార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ కు తెలియజేయగా వెంటనే ఇన్చార్జి కమిషనర్ ఇన్నూస్ గారికి తెలియజేయగా మున్సిపల్ సిబ్బందిని పంపిస్తే వారి వెంట ఉండి లీకేజీని గుర్తించి వెంటనే పనులను చేయించడం జరిగింది

33 వ వార్డు ప్రజలు మంచినీటి సమస్య తీర్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు

# ఉపాధి వేతన దారులకు ఈకేవైసీ కార్యక్రమం

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



చాగలమర్రి పట్టణంలోని కొత్త ఎస్సీ కాలనీ నందు జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబ శివరావు ఆధ్వర్యంలో కాలనీ లోని ఉపాధి వేతన దారులకు ఈకేవైసి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీ కరీముల్లా, టెక్నికల్ అసిస్టెంట్ కాలేశా, ఫీల్డ్ అసిస్టెంట్, ఏపీడి ఆఫీస్ సిబ్బంది చాగలమర్రి ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ మహబూబ్ బాషా పాల్గొనడం జరిగింది. ఇంకా ఎవరైనా ఉపాధి వేతన దారులు తమ పుస్తకాలను ఈకేవైసి చేపించుకోవడానికి ఎంపీడీవో ఆఫీస్ లేదా గ్రామ సచివాలయాల్లో గాని చేపించుకోవాలని అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివరావు తెలియజేశారు.

# స్వాతి నక్షత్రం సందర్భంగా యోగానంద లక్ష్మీ నరసింహ స్వామికి విశేష పూజలు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



బుధవారం కార్తీక మాసం మొదటి రోజు, నరసింహ స్వామి జన్మదినం స్వాతి నక్షత్ర సందర్భంగా ఆళ్లగడ్డ మండలం పెద్ద కందుకూరు గ్రామంలో వెలసిన శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో బుధవారం ఉదయము నుండి భక్తుల చేత అభిషేకాలు మరియు విశేష పూల అలంకరణ నిర్వహించబడుతుందని , వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు మరియు అన్నప్రసాద వితరణ జరుగుతుందని అలాగే శ్రీరామదండు భజన సంగం(పుల్లయ్య) వారిచే భజన కార్యక్రమం నిర్వహించబడుతుందని, బక్తాదులు స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేయడం జరిగింది.

# ఘనంగా పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

నక్సల్స్ ప్రభావ ప్రాంతంగా ఉన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన 47 మంది అధికారులకు నివాళులు.

పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద మంగళవారం ఫ్లాగ్ డే, కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. పోలీసుల త్యాగం మరువలేనిదని కొనియాడారు. దేశమంతా ప్రజలు పండుగలు కుటుంబ సభ్యులతో జరుపుకుంటున్న సమయంలో కూడా పోలీసులు విధుల్లో నిమగ్నమై ప్రజలను రక్షిస్తారని తెలిపారు. అటువంటి చిన్న చిన్న త్యాగాల నుండి మొదలుకొని అవసరమైతే విధి నిర్వహణలో ప్రాణాలను సైతం త్యాగం చేస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులందరికీ నమస్సుమాంజలి తెలియజేశారు.

పోలీసు కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నక్సల్స్ ప్రభావిత ప్రాంతంగా ఉండేదని, ఎంతో మంది ప్రాణ త్యాగం ఫలితంగానే స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా విధి నిర్వహణలో 47 మంది పోలీసు అధికారులు





ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా దేశ రక్షణకోసం, సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసులను స్మరించుకుని నివాళులు అర్పించామని తెలిపారు.

దేశవ్యాప్తంగా 191 మందికి పైగా అన్ని విభాగాల పోలీసులు అమరులయ్యారని, వారి త్యాగాలు ఎప్పటికీ వృధా కావని కమీషనర్ పేర్కొన్నారు. అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలు ప్రశాంతంగా ఉండేలా, శాంతి భద్రతలు కాపాడే విధంగా విధులు నిర్వహిస్తామని తెలిపారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారిని స్మరించుకుంటూ ఈ నెల 31 వరకు 10 రోజుల పాటు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

అనంతరం అమరవీరుల విగ్రహానికి కరీంనగర్ సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి. దేశవ్యాప్తంగా అమరులైన పోలీసులను స్మరించుకున్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ తో పాటు ఇతర పోలీసు అధికారులు మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి హాజరైనవారంతా పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు.

అమరుల కుటుంబ సభ్యులతో మాట్లాడిన పోలీస్ కమీషనర్, వారి సేవలను కొనియాడి, వారికి గల సమస్యలను తెలుసుకున్నారు. అట్టి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో డీసీపీలు వెంకటరమణ, భీం రావు లతో పాటు కమీషనరేటులోని పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# శిలాఫలకం పగలగొట్టినా చర్యలు ఉండవా..?!ఇదేనా ప్రజాప్రతినిధులకు ఇచ్చే గౌరవం..?!

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

బ్రహ్మంగారిమఠం లో లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన సచివాలయం, దాని శంకుస్థాపనకు విచ్చేసిన ప్రజా ప్రతినిధుల పేర్లతో ఉన్న శిలాఫలకాన్ని పగలగొట్టినా కూడా చర్యలు ఉండవా..?! ఇదేనా ప్రజా ప్రతినిధులకు ఇచ్చే గౌరవం అంటూ మండల ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.మండల పరిధిలోని నరసన్నపల్లె గ్రామ సచివాలయ%శీ%-3 గత ప్రభుత్వంలో నిర్మించి ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఆనాడు గ్రామ సచివాలయాల%శీ% ప్రారంభోత్సవానికి అప్పటి ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాంరెడ్డి,ప్రస్తుత బి.మఠం ఎంపీపీ వీరనారాయణరెడ్డి,జెడ్పిటిసి రామ గోవిందరెడ్డి తదితర ప్రజాప్రతినిధులు,అధికారుల పేర్లతో శిలాఫలకం వేయడం జరిగింది.ఈ సచివాలయాన్ని మొదట ప్రారంభించిన సమయంలో శిలాఫలకం వేయడం జరిగింది.అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే,ఈ శిలాఫలకం బోర్డును కొందరు దుండగులు పగలగొట్టడం జరిగింది.ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే..ఇది మంచి పద్ధతి కాదని,ఇలాంటి చర్యలు ఎవరు చేసిన సరే ఉపేక్షించేది లేదని మందలించినట్లు తెలిసింది.తిరిగి మళ్లీ అదే



స్థానంలో ఇంకొక శిలాఫలకం ఏర్పాటు చేయడం జరిగింది.కానీ ఆ శిలా ఫలకాన్ని కూడా నరసన్నపల్లె గ్రామానికి చెందిన,టిడిపికి చెందిన కొందరు యువకులు పగలగొట్టినట్లు అప్పట్లో వారి పేర్లతో స్థానిక పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ కూడా ఇచ్చినట్లు తెలిసింది.తిరిగి మళ్లీ రెండవసారి బిగించిన శిలాఫలకాన్ని కూడా ధ్వంసం చేయడంపై మండల ప్రజలు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు.అప్పట్లో అదే సచివాలయంలో పనిచేయుచున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఫలానా వ్యక్తులు అని కంప్లైంట్ ఇచ్చినట్లు తెలిసింది.ఒక్కసారి కాదు రెండుసార్లు శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన దుండగులపై ఎందుకు పోలీసులు చర్యలు తీసుకోలేకపోతున్నారని పలువురు విమర్శలు చేస్తున్నారు.గతంలో ఉన్న ఎస్సైకి కంప్లైంట్ ఇచ్చినట్లు సచివాలయ సిబ్బంది ద్వారా తెలిసింది.ఏది ఏమైనా రెండుసార్లు శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై మండల ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయని,అధికారమనేది ఎవరికి శాశ్వతం కాదని ఏ పార్టీ అయినా ప్రజాక్షేత్రంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల పేర్లని ఈ రకంగా దురుద్దేశంతో, కుట్రపూరితంగా,పగలగొట్టటాన్ని స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తపరుస్తున్నారు.ఫలానా వ్యక్తులని తెలిసి కూడా,వారి వారి మీద కంప్లైంట్ ఇచ్చి కూడా పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారని మండల ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఎస్పీ దొరవారు ఈ సంఘటనపై వివరాలు తెప్పించుకొని,శిలాఫలకం పగలగొట్టిన దుండగులపై కఠిన చర్యలు తీసుకొని,ప్రజాస్వామ్యంలో ఇలాంటి సంఘటనలు మళ్లీ మళ్లీ జరగకుండా చూడాలని మండల ప్రజలు అటు ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ విషయంపై ప్రస్తుత ఎస్సై శివప్రసాద్ ను వివరణ కోరగా,నేను ఉన్న సమయంలో ఎవరే గాని శిలాఫలకం పగలగొట్టినట్లు నా వద్దకు కంప్లైంట్ రాలేదని ఆయన తెలియ చేశారు.

# దేశ సరిహద్దులో సైనికుడు - రాష్ట్ర భద్రతలో పోలీసు ఇద్దరిదీ ఒకే త్యాగ పథం

**ప్రజల ధన, మాన ప్రాణ రక్షణలో అహర్నిశలు కృషి చేస్తూ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు.**

**చిరస్మరణీయం. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్.**

**ఉదయం న్యూస్ వనపర్తి**

ప్రపంచమంత నిద్రపోయినా మేల్కొని వుండే ఒకే ఒక్క వ్యక్తి %-% పోలీస్ అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి. పోలీసు అమరుల త్యాగాన్నిస్మరిస్తూ నివాళులు, కుటుంబ సభ్యులకు పరామర్శ పోలీస్ ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని పోలీసు పరేడ్ మైదానంలో స్మృతి పరేడ్ నిర్వహించి, అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన ఎస్పీదేశ సరిహద్దు భద్రతలో సైనికుడు ఎంత కీలకమో, రాష్ట్ర భద్రతలో పోలీసు కూడా అంతే కీలకమని అన్నారు. పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజా అవసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ, పోలీసు వ్యవస్థని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్., అన్నారు.మంగళవారం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఎస్పీ పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ అమరవీరుల దినోత్సవ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ వందనం స్వీకరించి అమరుల పోలీసు కుటుంబ సభ్యులు మరియు అధికారులు సిబ్బందితో కలిసి అమరవీరుల అమరవీరుల స్థూపానికి పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఎస్పీ అమరుల కుటుంబ సభ్యులను పేరుపేరునా పరామర్శించి శాలువాతో సన్మానించి చిరుకానుకలు అందజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన స్మృతి పరేడ్ కు పరేడ్ కమాండర్ గా రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వ్యవహరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....సమాజంలో శాంతి స్థాపన కోసం అసాంఘిక శక్తులతో జరిపిన పోరులో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని , అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని









తెలిపారు.1959 అక్టోబర్ 21వ తేదీన %జశ్రాఖీ% ఎస్సై, కరమ్ సింగ్ నాయకత్వం లోని భారత జవాన్లు ఈశాన్య లడక్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో చైనా సైనిక దళాలు జరిపిన ఆకస్మిక దాడిలో 10 మంది భారత జవాన్లు వీరమరణం పొందారని, వీరి ప్రాణ త్యాగాలకు ప్రతీకగా ప్రతీ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీని పోలీస్ ఫ్లాగ్ డే గా జరుపుకుంటున్నట్లు తెలిపారు.అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ వరకు సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్ల లో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు, కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆన్లైన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసు విధులు, సాంకేతిక వినియోగం, ప్రజారక్షణ లో పోలీసుల సేవలు , ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ మొదలైన విషయాలను స్కూల్ పిల్లలకు తెలియజేయడం జరుగుతుంది. విద్యార్థులకు ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు, షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ, రక్తదాన శిబిరాలు,సైకిల్ ర్యాలి వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అసాంఘిక శక్తులతో పోరాడుతూ కార్యనిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బందికి పేరు పేరునా నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ తామరగి మనకు, మన సమాజానికి శాంతిని స్థిరత్వాన్ని అభివృద్ధిని అందించిన మన సోదరులకు మరో గుర్తు చేసుకుంటూ వారికీ జోహారులు .

అనంతరం అమర పోలీసు కుటుంబ సభ్యులతో జిల్లా పోలీసు కార్యాలయంలో వారి సమస్యలు, సంక్షేమం గురించి ఎస్పీ ప్రత్యేకంగా చర్చించి వారికి అండగా ఉంటామని,

వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు , డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాలయం ఏ ఓ, సునందన, వనపర్తి సీఐ, కృష్ణయ్య,, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూర్ సీఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, మరియు పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లాలోని ఎస్సైలు,పోలీసు సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పోలీస్ మీ త్యాగాలు మరువలేను అన్నారు



**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ న్యూఢిల్లీలోని చాణిక్యపురి జాతీయ పోలీస్ స్మారక స్థూపం వద్ద అసువులు బాసిన పోలీసుల అమర వీరుల సేవలను స్మరిస్తూ కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కలిసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యాంశాలు:పోలీస్ అమరవీరులను స్మరిస్తూ ప్రకటనను విడుదల చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కమార్.పోలీసు వీరులారా.. మీ త్యాగాలను ఈ దేశం ఎన్నటికీ మరవదు. మీ ధైర్య, సాహసాలు, త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు నడుస్తాం.ప్రజాస్వామ్యంలో తుపాకీ ఉండాల్సింది పోలీసుల, సైనికుల చేతుల్లోనే.
బుల్లెట్ ను నమ్ముకున్న వాళ్లు కాలగర్బంలో కలిసిపోతారన్నది చరిత్ర చాటిన సత్యం.
బ్యాలెట్ ను నమ్మకున్న వాళ్లను ప్రజాస్వామ్య వాదులంతా స్వాగతించి అక్కున చేర్చుకుంటారన్నది అక్షర సత్యం.బుల్లెట్ ద్వారా సాధించిది ఏమీ లేదు. ప్రపంచవ్యాప్తంగా బ్యాలెట్ కు, బుల్లెట్ కు మధ్య ప్రతి ఘటనలో చివరకు గెలిచింది బ్యాలెట్ మాత్రమే. భారతీయ జనతా పార్టీ మొదటి నుండి బుల్లెట్ ను వ్యతిరేకిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో, హెూంమంత్రి అమిత్ షా మార్గదర్శకంలో కొనసాగుతున్న మావోయిస్టు నిర్మూలన తుది అంకానికి చేరుకుంది.
బుల్లెట్ ను నమ్ముకున్న వాళ్లు పశ్చాత్తాపంతో ఆయుధాలను వదిలి జన జీవన స్రవంతిలోకి రావడాన్ని స్వాగతిస్తున్నాం.రాబోయే మార్చినాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించడం తథ్యం.

## కాబోయే డి.ఎస్.పి సుమశ్రీని అభినందించిన మాజీ మంత్రి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



19వ వార్డుకు చెందిన కృష్ణయ్యసంతోసమ్మ కుమార్తె సుమశ్రీ ఇటీవలి జరిగిన గ్రూప్1పరీక్షలలో ప్రతిభ కనబరిచి డి.ఎస్. పిగా ఎంపికైన సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వీరి ఇంటికి వెల్లి సుమశ్రీని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి డి.ఎస్.పి స్థాయికి ఎదిగి వనపర్తి ప్రతిష్ఠ పెంచారని అదేవిధంగా ప్రజా జీవితంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల పక్షాన నిలబడి సేవలు అందించి తల్లిదండ్రులకు,వనపర్తికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నిరంజన్ రెడ్డి వెంట వాకిటి.శ్రీధర్,పలుస.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్,ఉంగ్లం.తిరుమల్,మంద.రాము,జోహెబ్ హుస్సేన్,డాక్టర్.డ్యానియల్,తోట.శ్రీను ఉన్నారు.

## కాబోయే డి.ఎస్.పి సుమశ్రీని అభినందించిన మాజీ మంత్రి.



**ఉదయం న్యూస్ వనపర్తి.**

19వ వార్డుకు చెందిన కృష్ణయ్యసంతోసమ్మ కుమార్తె సుమశ్రీ ఇటీవలి జరిగిన గ్రూప్1పరీక్షలలో ప్రతిభ కనబరిచి డి.ఎస్. పిగా ఎంపికైన సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వీరి ఇంటికి వెల్లి సుమశ్రీని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి డి.ఎస్.పి స్థాయికి ఎదిగి వనపర్తి ప్రతిష్ఠ పెంచారని అదేవిధంగా ప్రజా జీవితంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల పక్షాన నిలబడి సేవలు అందించి తల్లిదండ్రులకు,వనపర్తికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నిరంజన్ రెడ్డి వెంట వాకిటి.శ్రీధర్,పలుస.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్,ఉంగ్లం.తిరుమల్,మంద.రాము,జోహెబ్ హుస్సేన్,డాక్టర్.డ్యానియల్,తోట.శ్రీను ఉన్నారు.

# ఈ పంట నమోదు గడువుని ఈనెల 30 వరకు పెంచారు



**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ప్రభుత్వం ఈ పంట నమోదు గడువుని ఈనెల 30 వరకు పొడిగించినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. కొత్తపల్లి మండలం నందికుంట, కొత్తపల్లి, గువ్వలకుంట్ల గ్రామంలోని వరి పంటను పరిశీలించారు. రైతులందరూ తప్పనిసరిగా తమ పంటల వివరాలను రైతు సేవ కేంద్రాల ద్వారా నమోదు చేసుకోవాలని రైతులకు AO సూచించారు.వరి పంటలో ఆకు ఎండు తెగులును గమనించడం జరిగింది. ఈ తెగులు మరింతగా వ్యాప్తి చెందకుండా నియంత్రించేందుకు రైతులకు ప్లాంటొమైసిన్ ఏ 200 గ్రాములు ం కాపర్ హైడ్రాక్సైడ్ ఏ 400 గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. వర్షాల వలన నీరు అధికంగా నిలుచున్న చోట కాలువల ద్వారా నీటిని బయటికి పంపించి తక్షణ పోషక యాజమాన్యంలో భాగంగా 19:19:19 మందుని లీటరు నీటికి 5 నుండి 10 గ్రాములు పిచికారి చేసుకోవాలని రైతులకు తెలిపారు.

# వీరుల త్యాగాల ఫలితమే నేటి భారతదేశం

తుగ్గలి ఎస్సై బాల నరసింహులు.



**తుగ్గలి:ఉదయం న్యూస్:** ఎంతోమంది వీరుల త్యాగాల పుణ్యఫలితమే నేటి భారతదేశం అని తుగ్గలి ఎస్సై బాల నరసింహులు తెలియజేశారు. మంగళవారం రోజున మండల పరిధిలోని గల మారెళ్ళ గ్రామం నందు దేశం కోసం వీరమరణం పొందిన మారెళ్ళ గ్రామానికి చెందిన వేపదిన్నె ధనుంజయ విగ్రహానికి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్మరించుకుంటూ తుగ్గలి బాల నరసింహులు తన సిబ్బంది తోటి ధనుంజయ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ధనుంజయ దేశం కోసం తన ప్రాణాలను అర్పించి వీరమరణం పొందారని,అలాంటి వీరుల త్యాగ ఫలితంగానే మనమందరం స్వేచ్ఛ స్వాతంత్రాలతో జీవిస్తున్నామని,కాబట్టి వారు మనమనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని,దానిని దృష్టిలో ఉంచుకొని మనమందరం దేశభక్తితో, బాధ్యతగా జీవనం సాగించాలని ఎస్సై బాల నరసింహులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,మారేళ్ళ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పాటిల్ సూర్యనారాయణ రెడ్డి కి గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ ఘన నివాళి

**ఉదయం న్యూస్ :దేవనకొండ అక్టోబర్ 21**

దేవనకొండ మండలం పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ల కీ శే పాటీల్ శేషి రెడ్డి,కీ శే పాటీల్ నీరజ రెడ్డి గార్ల పెద్ద అన్నా విశ్రాంతి ప్రొఫీసర్ డాక్టర్ పాటీల్ సూర్య నారాయణ రెడ్డి వయస్సు 83 సంవత్సరాలు.ఈరోజు ఉదయం 11 గంటలకు మరణించారు. ఈయన కీ శే పాటీల్ సోమిరెడ్డి కీ శే పాటీల్ శేషమ్మ గార్ల పెద్ద కుమారుడు. ఈయన పెద్ద చదువులు చదివి వైద్య విద్యను చదివి ముంబాయి లోని చైనా ఆసుపత్రి లో 30 సంవత్సరాలు ప్రొఫీసర్ గా పనిచేసి పదివి విరమణ పొందాడు. పదవి విరమణ పొందిన తరువాత సొంత గ్రామం లో ఎనలేని సేవలు అందించిన ఘనుడు మహా దాత గుళ్ళు, గోపరాళ్లు కట్టిస్తూ ప్రజలు మనుసులో శాశ్వతంగా నిలిచిన మహనీయుడికి గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్ పూల మాల తో ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం లో కీ శే శివభూషణ్ రెడ్డి కుమారుడు పాటీల్ తిరుమల రెడ్డి, సాఫ్ట్ వెర్, పూణే, ఎంపిటిసి నామాల శ్రీను, మాజీ ఎంపిటిసి కురువ ఈరన్న, వాల్మీకి రాఘవేంద్ర,పాలక్షి రెడ్డి,కోటి రెడ్డి, వైసిపి నాయుకులు యేసేపు, నాగరాజు, మేఘన్న, ధనుంజయ్ మరియు గ్రామ ప్రజలు ఘన నివాళులు అర్పించారు.

## కడప జిల్లా ఎస్.పి. ని కలిసిన కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

కడప జిల్లా ఎస్.పి.ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు ఈ సందర్భంగా ఎస్. పి.జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతిని జిల్లాలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్, జిల్లా జనరల్ సెక్రటరీ సయ్యద్ గౌస్ పీర్, జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జ్ శివ మోహన్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్ , బద్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరు భాష తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి

న్యూఢిల్లీ: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఓ లేఖ రాశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. ఆపరేషన్ సిందూర్ కు శ్రీరాముడే స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు.. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకుందన్నారు. 'అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత ఇది రెండో దీపావళి. ధర్మాన్ని కాపాడాలని శ్రీరాముడు మనకు బోధించాడు. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తాడు. కొన్ని నెలల క్రితం మనం చేపట్టిన ఆపరేషన్ సిందూరే దీనికి ఉదాహరణ. మనం భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం. ఈ దీపావళికి మరో ముఖ్యమైన ప్రత్యేకత ఉంది. మావోయిస్టుల నుంచి విముక్తి పొందిన అనేక జిల్లాలతో పాటు మారుమూల ప్రాంతాల్లో కూడా దీపావళి వెలుగులు నిండాయి. మన దేశ రాజ్యాంగంపై విశ్వాసంతో అనేకమంది హింసా మార్గాన్ని విడిచిపెట్టి.. జన జీవన స్రవంతిలోకి వచ్చిన అనేకమందిని మనం ఇటీవల చూశాం అని పేర్కొన్నారు. ఇది దేశానికి ఇది ఒక గొప్ప విజయం అని పేర్కొన్నారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ రేట్లను తగ్గించిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఈ జీఎస్టీ రేట్ల తగ్గింపు కారణంగా ప్రజలకు పెద్ద మొత్తంలో లబ్ది చేకూరుతుందన్నారు. ఇక, పౌరులు స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని మోదీ పిలుపునిచ్చారు. అన్ని భాషలను గౌరవించాలన్నారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. మనం తీసుకునే ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించి.. యోగాను ఆచరిద్దామన్నారు. ఈ ప్రయత్నాలన్నీ.. మనల్ని వికసిత్ భారత్ వైపు నడిపిస్తాయన్నారు. శక్తి, ఉత్సాహం నిండిన ఈ పండగ వేళ.. దేశ పౌరులందరికి ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం దేశ పౌరులను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. దసరా నవరాత్రులు ప్రారంభ వేళ.. జీఎస్టీ ధరలను భారీగా తగ్గించామన్నారు. ఇదంతా భవిష్యత్తు తరం కోసం సంస్కరణలలో భాగంగా వీటిని చేపట్టామన్నారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలోని పౌరులకు రూ. వేల కోట్లు ఆదా చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. అంతే కాకుండా ఈ నిర్ణయం జీవితాన్ని సులభతరం చేయడంతోపాటు ఆర్థిక వృద్ధిని పెంచుతుందన్నారు. ఇక భారత్, ఉత్తమ భారత్ స్ఫూర్తిని నిలబెట్టడం కోసం స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. అన్ని భాషల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు.

## నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయండి



**కర్నూలు, అక్టోబర్ 21:-** నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఏపిఐఐసి జెడ్ఎమ్ ను ఆదేశించారు..మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ఏపిఐఐసి ప్రాజెక్టులు, భూసేకరణ అంశాలపై కలెక్టర్ ఏపిఐఐసి, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు...ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ కు నీటి సరఫరా పైప్ లైన్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న 3 కిలోమీటర్ల ఉన్న భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు... ఎమ్ఎస్ఎంఈ పార్క్ ల ఏర్పాటుకు సంబంధించి అడ్వాన్స్ పొజిషన్ కొరకు గాను ఫైల్ సర్కులేషన్ చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు... డ్రోన్ సిటీ కి సంబంధించి అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి పెగ్ మార్కింగ్ చేయాలని కలెక్టర్ ఏపిఐఐసి జెడ్ఎమ్ ను ఆదేశించారు...ఇతర ప్రాజెక్టులకు సంబంధించి కూడా పెండింగ్ లో ఉన్న పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఏపిఐఐసి జెడ్ ఎం మధుసూదన్ రెడ్డి, సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## కార్తీక మాసం స్వామివారి పల్లకి సేవ





కార్తీక మాసం సందర్భంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఈ నెల అక్టోబర్ 22వ తేదీ బుధవారము నుంచి నవంబర్ నెల20వ తేదీ గురువారము వరకు నెలరోజులు అంగరంగ వైభవంగా నంద్యాల జిల్లా నందికొట్కూర్ కొత్తపల్లె మండలం కొత్తపల్లె గ్రామంలో వెలసివున్న శ్రీశ్రీశ్రీ పార్వతిదేవి సమేత శ్రీ తాండవ మల్లేశ్వర స్వామివారి దేవస్థానంలో కార్తీకమాసం పూజ కార్యక్రమాలు నెలరోజులు భక్తిశ్రద్ధలతో ఆనవాయితీ ప్రకారము నిర్ణయించినారు ?? ????????నిత్యపూజలు స్వామివారి గర్భాలయంలో అఖండ జ్యోతి వెలుగుతూ దీంతోపాటు ఆలయం ముందర ఉన్న ధ్వజస్తంభంకి ఆకాశ దీపం వెలిగించడం జరుగును. గ్రామం భజన భక్తబృందం గ్రామ నలుమూలల నగర సంకీర్తన కార్యక్రమాలు కార్తీక మాసం మొదలు చివరి రోజు వరకు నెలరోజులు నిత్యం ఆకాశదీపం వెలిగించడం జరుగుతుంది.??????????కార్తీక మాసం మొదలైన రోజు నుంచి చివరిరోజు వరకు నెల రోజులు ఆలయం అర్చకులు ప్రతిరోజు ఉదయం స్వామివారికి ?????? ఆలయ యూత్ సభ్యులు డ్రమ్స్ వాయిద్యాలతో?????? స్వామి అమ్మవార్లకు బిందె సేవ కార్యక్రమముకు బస్టాండ్ దగ్గరలో ఉన్న సోమేశ్వర స్వామి దేవస్థానం నందు బావి నుంచి బిందె సేవకు నీళ్లు తేవడం జరుగుతుంది. అనంతరం గ్రామ నలుమూలల బిందె సేవ తిరిగి స్వామి అమ్మవారి దేవస్థానానికి తీసుకు రావడం జరుగుతుంది అనంతరం ముందుగా విగ్నేశ్వర స్వామికి పూజ కార్యక్రమం స్వామి అమ్మవార్లకు కుంకుమార్చన పాలాభిషేకం బిందె సేవ కార్యక్రమము పూజా కార్యక్రమము జరుగును. సాయంకాలము స్వామి అమ్మవార్లు ఉత్సవ విగ్రహాలను పల్లకిలో కూర్చోబెట్టి గ్రామ నలుమూలల ?????? ఆలయ యూత్ సభ్యులు డ్రమ్స్ వాయిద్యాలతో?????? ప్రతి ఒక్క హిందూ మహిళలు ఇంటి దగ్గర నుంచి స్వామి అమ్మవార్లుకు కాయ కర్పూరం పూల అలంకరణ కార్యక్రమం జరుగుతుంది. ఇందుకు శ్రీ పార్వతిదేవి సమేత శ్రీ తాండవ మల్లేశ్వర స్వామి భక్త బృందం గ్రామ పెద్దలు ప్రజలందరూ కలిసి ప్రతిరోజు ఉదయం సాయంత్రం పాల్గొనడం జరుగుతుంది. శ్రీ పార్వతిదేవి సమేత శ్రీ తాండవమల్లేశ్వర స్వామి వాట్సాప్,ఫేస్బుక్ గ్రూపులో ఉన్నవాళ్లు కాకుండా గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క హిందువు బంధువులందరూ కార్తీకమాసం నెల రోజులు స్వామివారి ఉదయం సాయంత్రం పూజా కార్యక్రమాలు అభిషేక పూజలు పల్లకి సేవలో ప్రతి ఒక్కరూ పాల్గొని స్వామివారి పూజా కార్యక్రమాలు జయప్రదం చేయాలని కోరుకుంటూ

## విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయం

పోలీసు సేవలు సమాజానికి ఆదర్శం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, అక్టోబర్ 21:-**



పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రాణాలను తృణప్రాయంగా భావించి ప్రజల రక్షణ కోసం త్యాగం చేసిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారిపేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం (బొమ్మలసత్రం)లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి అమ్మన్నరాజు తదితరులు హాజరయ్యారు. ముందుగా పెరేడ్ కమాండర్ జి. బాబు గారి వద్ద నుండి జిల్లా కలెక్టర్, ఎస్పీ గార్లు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం %ూ= ఐూా% శ్రీనివాసరావు గారు విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల వివరాలను అందరికీ తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం అత్యంత కష్టతరమైనదని, పగలు-రాత్రి, ఎండ-వాన తేడా లేకుండా విధులు నిర్వర్తించడం పోలీసుల నిత్యజీవితంలో భాగమని అన్నారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ ప్రజలకు రక్షణ కల్పించడమే కాకుండా, తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబ బాధ్యతలను సమన్వయపరచడం ఎంతో సవాలుగా ఉంటుందని పేర్కొన్నారు. టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో సైబర్ నేరాలను అరికట్టడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేసి, పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను ఓర్పుతో విని, పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. జిల్లాలో కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి సంవత్సరం నాలుగు నెలలు పూర్తయిన నేపథ్యంలో పోలీసు శాఖ అందించిన సహకారం విశేషమని, వారి కృషి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కీలకమైందని కలెక్టర్ ప్రశంసించారు.జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ఎంతో కష్టసాధ్యమైనదని, ఎండ, వాన, చలి, పగలు-రాత్రి తేడా లేకుండా ప్రజల భద్రత కోసం పోలీసు సిబ్బంది నిరంతరం విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఇటీవల విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన హైదరాబాద్‌కు చెందిన కానిస్టేబుల్‌ను స్మరించుకుంటూ, పోలీసుల సేవలు సమాజ రక్షణలో అపారమైనవని పేర్కొన్నారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్‌స్ప్రింగ్ ప్రాంతంలో చైనా దాడిని ఎదుర్కొంటూ వీరమరణం పొందిన 10 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు పోలీసు అమరవీరుల దినోత్సవానికి ప్రేరణగా నిలిచారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం తర్వాత దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ, ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

# కంప్యూటర్ జాబ్ చేస్తున్నారా.. ఈ వర్కౌట్స్ చేయాల్సిందే..

నేటి కాలంలో చాలా మంది కంప్యూటర్స్ జాబ్స్ చేస్తున్నారు. అలాంటివారికి ఎక్కువగా వెన్నునొప్పి, మెడనొప్పి వస్తుంటాయి. దీని నుంచి రిలాక్స్ అవ్వాలంటే కొన్ని స్ట్రెచింగ్ వర్కౌట్స్ చేయాలి. అవేంటో చూద్దాం. చాలా మంది ఎక్కువసేపు కూర్చొని పని చేయడం వల్ల మెడ, వీపు నొప్పి వస్తుంది. అలా వచ్చినా కూడా కచ్చితంగా వర్క్ చేయాలి. అలాంటప్పుడు కొన్ని వర్కౌట్స్, స్ట్రెచెస్ చేయడం వల్ల సమస్య తగ్గుతుంది. రెగ్యులర్‌గా చేస్తే వారికి నొప్పులు తగ్గుతాయి. మరి అలాంటి స్ట్రెచెస్ ఏంటో తెలుసుకోండి.







క్వాడ్ స్ట్రెచ్.. ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల వచ్చే సమస్యల్ని ఇది దూరం చేస్తుంది. ఎలా చేయాలంటే మీ పాదాలను ఒకేదగ్గర పెట్టి నిలబడాలి. మీ ఎడమ కాలుని వెనక్కి వంచి ఎడమ చేతితో పాదాన్ని పట్టుకోండి. చేతులతో కాలుని చాచండి. ఇలానే కాసేపు ఉండి తిరిగి వేరే వైపు కూడా ఇలానే చేయండి.

ఫార్వర్డ్ స్ట్రెచ్.. ఎక్కువసేపు కూర్చునే వారు ఈ స్ట్రెచింగ్ చేయొచ్చు. దీనికోసం చేతులని వెనుకభాగంలో ఉంచి శరీరాన్ని ముందుకు చాచండి. నెమ్మదిగా ముందుకు వంగండి. చేతులు కూడా పైకి పెట్టండి. ఇది మంచి స్ట్రెచింగ్ వర్కౌట్. ఇది బ్యాక్ ట్విస్ట్ నొప్పిని తగ్గించడమే కాకుండా నడుముని టోన్ చేసేందుకు కూడా సాయపడుతుంది. బ్యాక్ ట్విస్ట్‌లు నడుము కొవ్వుని తగ్గిస్తాయి.


ముందుగా నేలపై నిలబడాలి. చేతులని రిలాక్స్ మోడ్‌లో పెట్టండి. మీ అప్పర్ బాడీని ఓ వైపు నుండి మరో వైపుకి తీసుకురండి. వీలైనంత వరకూ ట్విస్ట్ చేయండి. మరోవైపు కూడా ఇలానే చేయండి. దీని వల్ల వెన్నునొప్పి తగ్గి పనిచేయడానికి శక్తిని అందిస్తాయి.

స్ట్రెచ్ క్యాట్ పోజ్.. ఇది మీరు హాయిగా కూర్చునే చేయొచ్చు. దీని వల్ల కండరాల ఒత్తిడి తగ్గుతుంది. వెన్నునొప్పి తగ్గుతుంది. ఇది చేయడానికి ముందుగా మీ కాళ్ళని వెనక్కి మడిచి కూర్చోవాలి. చేతులని నిటారుగా, మోకాళ్ళని వంచి నేలపై నిలబడండి. మీ బ్యాక్‌నికి పైకి లేపి తలని క్రిందికి వంచండి. చేతులని వీలైనంత వరకూ క్రిందకి చాచండి. దీని వల్ల చాలా రిలాక్స్‌గా ఉంటారు.

సైడ్ స్ట్రెచింగ్.. సైడ్ స్ట్రెచెస్ అనేది బెస్ట్ స్ట్రెచెస్. దీని వల్ల ఇన్‌స్టంట్ రిలీఫ్ ఉంటుంది. ఎక్కువసేపు కూర్చునే వారు దీనిని కచ్చితంగా చేయాలి. ఇది చేయడానికి ముందుగా నిలబడాలి. చేతులని పైకి లేపి కలిపి పట్టుకుండి. ఎడమవైపుకి వంగి, వీలైనంతత వరకూ సాగదీయండి. మళ్ళీ స్టార్టింగ్ పాయింట్‌కి వచ్చి కుడివైపుకి కూడా ఇలానే చేయండి.

ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే







# పిల్లలు హోంవర్క్ చేయడానికి మారం చేస్తున్నారా..?

పిల్లలు హోంవర్క్ చేయడానికి మారం చేస్తున్నారా..? పిల్లలు ఆడుకోవడానికి, ఫోన్‌లో వీడియోలో చూడటానికి, వీడియో గేమ్‌లు అడానికి చూపినంత ఇంట్రెస్ట్ చదువుకోవడానికి, హోంవర్క్ చేయడానికి చూపించరు. కొంతమంది పిల్లలు.. స్కూల్ నుంచి ఇంటికి రాగానే.. హోంవర్క్ పూర్తి చేసేస్తుంటారు. అయితే, కొందరు పిల్లలు మాత్రం హోంవర్క్ పూర్తి చేయడానికి ఇష్టపడరు. వీళ్లతో హోంవర్క్ చేయించడానికి.. తల్లిదండ్రులు నానా తంటాలు పడుతుంటారు. పిల్లల చదువులో హోంవర్క్ కీలకమైన అంశం. ఇది క్లాస్ రూమ్ అభ్యాసాన్ని బలోపేతం చేస్తుంది, అధ్యయన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది, బాధ్యత, టైమ్ మేనేజ్‌మెంట్ అలవాటు అవుతుంది. మీ చిన్నారి హోంవర్క్ చేయడానికి మారం చేస్తుంటే.. కొన్ని టిప్స్ మీ చాలా హెల్ప్ అవుతాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

చదువుకోవడానికి వాతావరణాన్ని సృష్టించండి.. మీ పిల్లలను చదువుకోవడానికి, హోంవర్క్ పూర్తి చేయడానికి.. అనువైన ప్రదేశాన్ని సృష్టించండి. మీ పిల్లలకు అవసరమైన పెన్నులు, బుక్స్, పేపర్స్, రిఫరెన్స్ మెటీరియల్స్ వంటి అవసరమైన వస్తువులను వారికి అందుబాటులో ఉంచండి. మంచి వాతావరణం వారి ఏకాగ్రత, ఉత్పాదకతను ప్రోత్సహిస్తుంది.

కొట్టొద్దు.. కొందరు పేరెంట్స్.. పిల్లలు హోంవర్క్ చేయడానికి మారం చేస్తుంటే.. తిడుతుంటారు, కొందరైతే ఏకంగా కొట్టేస్తారు కూడా. ఇలా చేస్తే.. మీ చిన్నారి మొండిగా తయారవుతుంది. పిల్లలను తిట్టి, కొట్టి హోం వర్క్ చేయించడం ఆపండి. వాళ్లతో ఫ్రెండ్లీగా మాట్లాడి హోంవర్క్ పూర్తి చేయండి.

రొటీన్ సెట్ చేయండి.. చాలామంది పిల్లలు హోం వర్క్ పేరు తీయగానే.. ఆడుకున్న తరవాత చేస్తాం, తిన్నాక చేస్తాం, ఉదయం నిద్ర లేచిన తరవాత చేస్తాం.. అంటూ రకరకాల సాకులు చెబుతుంటారు. హోంవర్క్‌ను పోస్ట్‌పోన్ చేయకుండా.. రోజూ ఒకే రొటీన్ ఫాలో అయ్యేలా టైమ్ షెడ్యూల్ సెట్ చేయండి. కొందరు స్కూల్ నుంచి రాగానే హోంవర్క్ చేయడానికి ఇష్టపడుతుంటారు, కొందరు ఆడుకున్న తర్వాత హోంవర్క్ చేయాలనుకుంటారు. మీ పిల్లలకు నచ్చిన సమయంలో హోంవర్క్ టైమ్ పెట్టండి. రోజూ ఇదే ఫాలో అయితే.. అలవాటుగా మారిపోతుంది.

తక్కువగా ఉన్నవి ముందు చేయించండి.. స్కూల్ నుంచి రాగానే వాళ్లకు స్నాక్స్ పెట్టండి. స్కూల్‌లో జరిగిన విషయాల గురించి వాళ్లతో మాట్లాడండి. చేయించాల్సిన హోం వర్క్ ఏముందో చూడండి. తక్కువగా ఉన్న పనిని ముందుగా పూర్తి చేయాలని చెప్పండి. కాస్త సమయం ఎక్కువ తీసుకునే పనులను మెల్లగా చేయించండి. హోం వర్క్ అంతా పూర్తి చేసిన తరవాత పిల్లలు ఆడుకోవటానికి సమయం ఉండదు అనే ఆలోచనలో ఉంటుంటారు. వాళ్లని ఇంట్లోనే ఉండాలనే రూల్స్ పెట్టకండి. ఆటలు ఆడుకునేందుకు బయటకు పంపించండి. ఆడితే.. శారీరకంగా, మానసికంగా రిలాక్స్ అవుతారు. మీరే చేసేయవద్దు.. పిల్లలు హోం వర్క్ చేయకుంటే స్కూల్లో టీచర్లు తమ పిల్లల్ని కొడతారని కొంతమంది వాళ్ల తల్లులే చేసేస్తుంటారు. ఇలా ఎంతమాత్రం చేయకూడదు. దీంతో పిల్లలు హోం వర్క్ చేసేందుకు ఆసక్తి చూపించరు. వాళ్లు మా అమ్మ చేసేస్తుందిలే అనే భావనలోకి వస్తారు. వాళ్లలో నేర్చుకునే శక్తి కూడా తగ్గుతుంది. వాళ్లకు సహాయం కావలిస్తే.. చేయాలి గానీ మీరే మొత్తం హోంవర్క్ చేయవద్దు. బట్టీ వద్దు.. పిల్లలు బట్టీ పట్టి చదవకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. అందువల్ల హోం వర్క్‌లో సైన్స్ ప్రాజెక్టులు చేయాల్సి వస్తే.. కాస్త ఎక్కువ శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాలి. పిల్లలకు యాంత్రికంగా కాకుండా ఆ సబ్జెక్టు గురించి పూర్తి అవగాహన వచ్చే విధంగా వివరించి చెప్పండి.

# కిచెన్‌లోని పదార్థాలకి చీమలు, పురుగులు పట్టకుండా..

వంటగదిలో వస్తువులు, ఆహార పదార్థాలకి చీమలు పడుతుండడం కామన్. అలాంటి వాటికి కొన్ని టిప్స్ ఉన్నాయి. దీంతో సమస్య పరిష్కారమవుతుంది.

మన రోజువారీ జీవితంలో కొన్ని చిన్న చిన్న సమస్యలు చాలా ఇబ్బంది పడతాయి. అందులో వంట గదిలో ఫుడ్స్‌కి చీమలు, పురుగులు పడుతుంటాయి. అలాంటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే సమస్య తగ్గుతుంది.

నవంబర్ 10 తో ముగియనున్న అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ ఎ సేల్ ముగిసేలోపే షాపింగ్ చేసేయండి

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా కూడా కలపొచ్చు. అయితే, అవి కేవలం పప్పులు, బియ్యం వంటి గింజల్లోనే కలపాలి. ఆ తర్వాత వాటిని చక్కగా వాష్ చేయడం మరువొద్దు.

వెనిగర్.. వెనిగర్ కూడా కీటకాలని దూరం చేస్తుంది. అందుకోసం కాటన్ బాల్స్‌ని వెనిగర్‌లో ముంచి అక్కడక్కడ పెట్టండి. దీని వల్ల ఆ ఘాటు వాసనకి చీమలు, కీటకాలు రావు.

బిర్యానీ ఆకులు.. పప్పులు, బియ్యం, నట్స్, పల్సెస్ ఇలాంటి వాటికి చీమలు, పురుగులు పట్టకుండా అందులో బిర్యానీ ఆకులు వేయండి. వాటి ఘాటు వాసనకి చీమలు, పురుగులు పట్టవు. ఇక తేనె వంటి వాటికి కూడా చీమలు పడుతుంటాయి. అలాంటప్పుడు అందులో లవంగాలు వేయొచ్చు. దీని వల్ల దానికి చీమలు అంతగా పట్టవు. అదే విధంగా వాటి మూత చుట్టూ వాసెలిన్ రాయడం మంచిది. దీని వల్ల చీమలు పట్టవు.

బియ్యం, గోధుమ పిండి.. మన ఇళ్ళలో బియ్యం పిండి, గోధుమ పిండి కొనుక్కొచ్చి పెడతాం. వాటికి కూడా ఎక్కువగా పురుగులు పట్టే అవకాశం ఉంది. అలాంటి వాటికి కూడా పురుగు పట్టకుండా ఉండాలంటే మిరియాలు, దాల్చిన చెక్క అందులో వేయాలి.

దాల్చిన చెక్క.. పంచదార డబ్బాలో దాల్చిన చెక్క వేస్తే చీమలు, పురుగులు పట్టవు. దీనిని వాసన కారణంగా చీమలు పట్టవు. కాబట్టి, చక్కెర డబ్బాలో ఓ ముక్క దాల్చిన చెక్క వేసి పెట్టండి.

వీటితో పాటు.. ఎప్పటికప్పుడు సరుకుల్ని క్లీన్ చేస్తుండాలి. లేకపోతే పురుగులు, చీమలు పడుతుంటాయి. కాబట్టి, వీటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం మరువొద్దు.





# తిన్నా షుగర్ పెరగదు..!

దీపావళి కూడా రాబోతుంది. దీపావళి అంటేనే వెలుగుల పండుగ. అమావాస్య చీకట్లను చీల్చుతూ ఎటుచూసినా దీపాల సొబగులే.. అంబరాన్నంటే సంబరాలే. దీపావళి అంటే దీపాలే కాదు.. టేస్టీ.. టేస్టీ.. స్వీట్లు కూడా గుర్తొస్తాయి. పండుగ రోజు అందరూ స్వీట్స్ తింటూ ఎంజాయ్ చేస్తుంటే.. షుగర్ పేషెంట్స్ మాత్రం మిఠాయిలు, స్వీట్స్ తినకుండా నోరు కట్టేసుకుంటారు. చక్కెర పదార్థాలు తింటే.. బ్లడ్ షుగర్ లెవల్స్ పెరుగుతాయని భయపడుతుంటారు. మీరు డయాబెటిస్‌తో బాధపడుతుంటే.. రుచికరమైన స్వీట్స్ మీకోసమే. పండుగ రోజు స్వీట్స్ త్యాగం చేయనవసరం లేదు, అలాగే బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. అవేంటో, ఎలా తయారు చేయాలో ఈ స్టోరీలో చూద్దాం.

స్కిమ్డ్ మిల్క్ - 5 కప్పులు, బియ్యం - 60 గ్రాములు (వేడి నీటిలో 30 నిమిషాలు నానబెట్టండి), యాలకులు - 6

పిస్తా పొడి - 2 టేబుల్ స్పూన్లు, రోజ్ ఎసెన్స్ - 1/4 స్పూన్, బాదం పప్పులు - 10, ఇలా తయారు చేయండి..

బియ్యాన్ని వడకట్టి బ్లెండర్లో వేయండి. దీనిలో కొంచెం పాలు వేసి బ్లెండ్ చేయండి. మిగిలిన పాలను మరిగించండి. ఆ తర్వాత దానిలో రుబ్బిన బియ్యం వేసి మరిగించండి. దీన్ని గరిటతో తిప్పుతూ ఉండాలి. అడుగు అంటకుండా చూసుకోవాలి. మంటను సిమ్‌లో పెట్టి.. 20 - 25 నిమిషాల పాటు మరిగించండి. పిండి దగ్గరపడిన తర్వాత.. మంట ఆర్పి యాలకులు వేయండి. దీనిలో పిస్తా పొడి, రోజ్ ఎసెన్స్ వేసి మళ్లీ కదపండి. దీన్ని ఫ్రిజ్‌లో పెట్టి, ఆ తర్వాత బాదం పప్పు వేసుకుని ఎంజాయ్ చేయండి.

రాగీ ఓట్స్ లడ్డు..

రాగి పిండి - కప్పున్నర, ఓట్స్ - కప్పు, ఖర్జూరాలు - 20, పాలు - 1/4 కప్పు, నెయ్యి - టేబుల్ స్పూన్, యాలకుల పొడి - 1 టీస్పూన్, తెల్ల నువ్వులు - 1/4 కప్పు, కొబ్బరి పొడి - 1/4 కప్పు, తేనె- 1 టేబుల్ స్పూన్, ?ఇలా తయారు చేయండి.. ఓట్స్‌ను డ్రై రోస్ట్ చేసి మిక్సీలో గ్రైండ్ చేసుకోండి. 15 ఖర్జూరాల్లో గింజలు తీసి బ్లెండర్‌లో వేయండి, దీనిలో పాలు పోసి పేస్ట్‌లా చేసుకోండి. మిగిలిన ఖర్జూరాలను చిన్న ముక్కలుగా కోసుకోవాలి. తెల్ల నువ్వులను డ్రై రోస్ట్ చేసుకోవాలి. ఒక పాన్‌లో నెయ్యి వేసి, ఓట్స్ పిండిని తక్కువ మంటపై కొన్ని నిమిషాలు వేయించాలి. మరో పాన్ తీసుకుని నెయ్యి వేసి రాగి పిండిని పచ్చివాసన పోయే వరకు తక్కువ మంట మీద వేయించాలి. ఓట్స్ పిండిని రాగుల పిండితో కలపండి. తర్వాత ఖర్జూరం పేస్ట్ వేసి బాగా కలపాలి. యాలకుల పొడి వేసి బాగా కలపాలి. కొన్ని నిమిషాలు తక్కువ మంటపై ఉంచండి. ఆ తర్వాత మంట ఆర్పి, ఈ మిశ్రమాన్ని చల్లార్చండి. ఆపై తరిగిన ఖర్జూరాలను యాడ్ చేయండి. ఈ పిండిలో తేనె వేసి మిక్స్ చేయండి. ఆ తర్వాత లడ్డూల్లా చేసుకోండి. వాటిపై నువ్వుల గింజలు, కొబ్బరి పొడి కోట్ చేయండి.

గుమ్మడికాయ ఓట్స్ కేక్.. గుమ్మడి గింజలు - 1 కప్పు, గోధుమ పిండి - 1/2 కప్పు, సేమియా - 2 టేబుల్ స్పూన్లు, వేయించిన ఓట్స్ - 2 టేబుల్ స్పూన్లు, స్కిమ్డ్ మిల్క్ - 1 టేబుల్ స్పూన్, జాజికాయ పొడి -1/4 స్పూన్, ఉప్పు - చిటికెడు, బేకింగ్ పౌడర్ - 1/2 స్పూన్, సోడా బై-కార్బ్ - 2 చిటికెలు, వెన్న - 4 టీ స్పూన్లు, మైక్రోవేవ్ ప్రూఫ్ బౌల్‌లో గుమ్మడికాయ గింజలు, 2 టీస్పూన్ల నెయ్యి వేసి.. మైక్రోవేవ్‌లో 3 నిమిషాలు పాప్ చేయండి. దాన్ని బయటకు తీసి, దానిలో గోధుమ పిండి, సెమోలినా, ఓట్స్, స్కిమ్డ్ మిల్క్, జాజికాయ, ఉప్పు, సోడా, బేకింగ్ పౌడర్ వేసి బాగా కలపాలి. 10 నిమిషాలు మైక్రోవేవ్‌ను ప్రీహీట్ చేయండి. మైక్రోవేవ్ ప్రూఫ్ బౌల్‌లో కొద్దిగా నెయ్యి రాసి ఆ మిశ్రమాన్ని అందులో పోయాలి. పైనాపిల్ సోర్బెట్.. ఫ్రీజ్ చేసిన పైనాపిల్ - 1, ఫ్రీజ్ చేసిన మామిడి ముక్కలు - 1 కప్పు, నిమ్మరసం - 1 టేబుల్ స్పూన్, నీళ్లు - 1 కప్పు, ఇలా తయారు చేసుకోండి.. పైనాపిల్, మామిడి ముక్కలు, నిమ్మరసం వేసి బ్రెండర్‌లో వేయండి. దీన్ని క్రీమ్‌లా వచ్చే వరక్ బ్లెండ్ చేయండి, అవసరం అయితే కొన్ని నీళ్లు వేసి బ్లెండ్ చేయండి. దీన్ని కూల్‌కూల్‌గా ఎంజాయ్ చేయండి.





# స్కిన్ మెరుస్తుంది..







ముఖం మెరవాలని అందరికీ ఉంటుంది. అందుకోసం కెమికల్ ప్రోడక్ట్స్ కాకుండా నేచురల్ ప్రోడక్ట్స్‌ని వాడాలి. అలాంటి ప్రోడక్ట్స్ గురించి తెలుసుకోండి. శరీరంలో అతి పెద్ద అవయవం చర్మం. చర్మం ఆరోగ్యం ఉంటే మెరుస్తూ కనిపిస్తుంది. మీ స్కిన్ ఎప్పుడూ మెరుస్తూ అందంగా కనిపించాలంటే సరైన స్కిన్ కేర్ ముఖ్యం. దీనికి ఇంట్లో తయారు చేసే ప్యాక్ కూడా సరిపోతుంది. అలాంటి ఓ ప్యాక్ గురించి తెలుసుకుందాం. దీనికి కావాల్సిన పదార్థాలు, వాటితో బెనిఫిట్స్ గురించి తెలుసుకోండి.

పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది చర్మాన్ని కాంతివంతంగా ఉంచుతుంది. పసుపుని ఫేస్‌ప్యాక్ ప్రోడక్ట్స్‌లో కలిపి సహజమైన గ్లో వస్తుంది. ఇది మొటిమలు, సోరియాస్, గాయాలను కూడా నయం చేస్తుంది. ఏం చేయాలంటే.. శనగపిండి, పసుపు పొడిని బాగా మిక్స్ చేసి అందులో పెరుగు వేసి పేస్ట్‌లా చేసి ముఖం, మెడకి అప్లై చేయాలి. 5 నిమిషాల తర్వాత ముఖాన్ని సున్నితంగా మసాజ్ చేయండి. దీంతో మృతకణాలు తొలగిపోతాయి. తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయాలి. చల్లని నీటితో ముఖం కడగాలి. మగవారు అయితే పసుపు వాడకపోయినా పర్లేదు. పెరుగు ఓ అద్భుత ప్రోబయోటిక్ ఫుడ్. ఇది చర్మాన్ని కూడా అందంగా చేస్తుంది. దీన్ని వారానికి రెండు, మూడుసార్లు ఫేస్ ప్యాక్ వేయాలి. దీని వల్ల చర్మం మృదువుగా చేస్తుంది. ఇది సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేసి మొటిమలని తొలగిస్తుంది. చర్మ చికాకుని తగ్గించి యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. 5 టీ స్పూన్ల పెరుగు తీసుకుని అందులో నిమ్మ, నారింజ రసం వేసి మిక్స్ చేయాలి. 20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని క్లీన్ చేయాలి. ఇది చర్మ రంధ్రాలను బిగుతుగా ఉంచుతుంది.

దోసకాయ.. దోసకాయలో విటమిన్ సి, కె, మాంగనీస్, బీటా కెరోటిన్ వంటి ముఖ్య పోషకాలు ఉన్నాయి. అందుకే, ఫేషియల్ చేసినప్పుడు కళ్ళపై దోసకాయ ముక్కలు పెడతారు. దీని వల్ల కళ్ళు చల్లగా మారతాయి. చర్మాన్ని తాజాగా కనిపించేలా చేస్తుంది. యవ్వనంగా ఉంచుతుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. ఇది సన్ బర్న్, చర్మం ఎర్రగా మారడం, దద్దుర్లు, కంటి శుక్లం, కండ్ల కలక వంటి సమస్యల్ని దూరం చేస్తుంది. ఏం చేయాలంటే.. దోసకాయని ముక్కలు చేసి పేస్ట్ చేయాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత చల్లని నీటితో కడగాలి. చర్మం పొడిబారిన తర్వాత మాయిశ్చరైజర్‌ని రాయాలి.

కొబ్బరినూనె.. కొబ్బరినూనెలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్, హీలింగ్ గుణాలు ఉన్నాయి. అయితే, అలర్జీ వంటి సమస్యలు ఉన్నవారు దీనిని వాడకూడదు. దీనిని ఎలా వాడాలంటే.. ముఖానికి మేకప్ ఉంటే ముందుగా క్లీన్ చేయండి.ఆ తర్వాత కొబ్బరినూనె రాయండి. ఇది మంచి మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. దీంతో ముఖాన్ని మసాజ్ చేయండి. క్లెన్సర్‌తో క్లీన్ చేసే ముందు ఇలా చేయండి.

అలోవేరా.. అలోవేరా చర్మాన్ని మృదువుగా, ఆరోగ్యంగా చేస్తుంది. అలోవెరా చర్మంలో కొత్త కణాలను పెంచుతుంది. రంధ్రాలు మూసుకుపోకుండా చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. దీనిని రోజూ వాడడం వల్ల చర్మం ఆరోగ్యంగా మెరుస్తుంది. అందుకోసం కలబంద జెల్‌ని తీసుకుని పాలతో కలిపి ముఖం, మెడకి అప్లై చేసి 30 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయొచ్చు.

బెనిఫిట్స్.. ఫేస్‌ప్యాక్ వేసుకుంటే చర్మం హైడ్రేట్ అయి చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. పదార్థాలు చర్మంలోకి చొచ్చుకుపోవడాన్ని సులభతరం చేస్తాయి. ఫేస్‌ప్యాక్‌ని చర్మ రకాన్ని బట్టి వారానికి ఒకటి నుండి మూడుసార్లు వాడాలి. దీంతో పాటు క్లెన్సింగ్, టోనింగ్, మాయిశ్చరైజర్ వాడడం చర్మానికి అవసరం. ఇది చర్మ కణాలను హైడ్రేట్ చేస్తుంది. చర్మం %జూ౦% స్థాయిని రీబ్యాలెన్స్ చేస్తుంది. దీంతో చర్మం మృదువుగా మారుతుంది

# ఎల్లమ్మ సినిమా హీరోగా దేవిశ్రీప్రసాద్ కోడై కూస్తున్న సోషల్ మీడియా



బలగం వేణు నిర్మించనున్న ఎల్లమ్మ సినిమాకు అరుదైన హీరో దొరికాడు. బలగం వంటి సూపర్ సక్సెస్ తర్వాత వేణు ఎల్లమ్మ అనే మరో చిత్రాన్ని తెరకెక్కించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తోండగా ఎడాదిన్నరగా హీరో విషయంలో తర్జన భర్జనలు జరుగుతూ ఉన్నాయి. నాని, నితిన్, శర్వానంద్, నిఖిల్, బెల్లంకొండ శ్రీనివాస్ ఇలా నలుగురైదుగురు పేర్లు తెరమీదకు వచ్చి పోవడం జరిగిపోయాయి. ఇక కథానాయుకల విషయంలోనూ సాయి పల్లవి, కీర్తి సురేశ్‌ల మధ్యే చర్చలు నడుస్తున్నట్లు వార్తలు ఎప్పటినుంచో ఉన్నాయి. అయితే.. తాజాగా ఈ స్థానంలోకి సంగీత దర్శకుడు దేవీ శ్రీ ప్రసాద్ పేరు రావడం సినీ లవర్స్‌ను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో హాల్‌చల్ చేస్తోంది. అంతేగాక ఈ సినిమాకు దేవీనే సంగీతం కూడా అందించనున్నట్లు సమాచారం. ఇప్పటికే డ్యాన్స్, నటనలోనూ దేవీకి అద్భుత ప్రతిభ ఉంది. అయితే ఈ వార్తల విషయంలో ఇప్పటివరకు అధికారిక ప్రకటన అయితే లేదు. మేకర్స్ , దర్శకుడు వేను, దిల్ రాజు, దేవీ శ్రీ ప్రసాద్ స్వయంగా స్పందిస్తే తప్ప ఈ వార్తలపై క్లారిటీ రాదు. ఇదిలాఉంటే.. కుమారి 21ఎఫ్ సినిమా సమయంలో దేవి శ్రీ ప్రసాద్‌ని నా ఎస్వీసీ బ్యానర్ లో సుకుమార్ దర్శకత్వంలో హీరోగా పరిచయం చేస్తాను అని దిల్ రాజు గతంలోనే మాట ఇచ్చాడు. కానీ దశాబ్దం గడిచినా అది ముందుకు పడలేదు. ఇప్పుడు ఈ చిత్రంతో అటు వేణు, ఇటు డీఎస్పీ ఇద్దరిని కలిపి సినిమా తీస్తే దిల్ రాజు ఇచ్చిన మాట కూడా నేరవేరినట్లే అవుతుందని టాక్ వినిపిస్తోంది. అయితే ఎల్లమ్మ సినిమా విషయంలో ఎలాంటి వార్తలు వస్తాయో ఎదురు చూడాలి.







## 650 కోట్ల వసూళ్లను దాటేసిన కాంతారా




కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో వచ్చిన కాంతార చాప్టర్ 1 చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఇప్పటికే ఇప్పటికే రూ.650 కోట్లను అలవోకగా దాటి బాహుబలి ది బిగినింగ్ రికార్డును బద్దలుకొట్టిన ఈ చిత్రం తాజాగా గదర్ 2 రికార్డును అధిగమించింది. గదర్ 2 చిత్రం వరల్డ్ వైడ్‌గా రూ.700 కోట్ల వసూళ్లను సాధించగా.. ఈ రికార్డును చెరిపివేస్తూ.. కాంతార రూ.717 కోట్లతో దూసుకుపోతుంది. దీంతో దేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన టాప్-20 చిత్రాల్లో కాంతార 16వ స్థానానికి ఎగబాకింది.

## సరదాగా సాగే కథతో కె ర్యాంప్ హీరో కిరణ్ అబ్బవరం వెల్లడి



'ఈ సినిమా చేయాలని అనుకున్నప్పుడే దీపావళికి విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం. ఖచ్చితంగా కుటుంబ సభ్యులందరూ కలసి చూసే చిత్రం అవుతుందని నమ్మాం. మేము అనుకున్న దానికంటే సినిమా బాగా వచ్చింది. నన్నూ, మా చిత్ర బృందాన్ని నమ్మండి. ఈ దీపావళి పండుగ 'కె.ర్యాంప్' తో మరింత సరదాగా ఉంటుంది. ఇకపై నా అభిమానులు గర్వపడేలా సినిమాలు చేస్తా' అని హీరో కిరణ్ అబ్బవరం అన్నారు. కిరణ్ హీరోగా జైన్స్ నాని తెరకెక్కించిన చిత్రమిది. యుక్తి తరేజా కథానాయిక. హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బేనర్లపై రాజేశ్ దండా, శివ బొమ్మక్ నిర్మించారు. ఈ నెల 18న విడుదలవుతోన్న సందర్భంగా గురువారం చిత్రబృందం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ సందర్భంగా ఇంకా ఆయన మాట్లాడుతూ.. మాపై నమ్మకంతో రండి కడుపుబ్బా నవ్వించి తీరుతాం అని థియేటర్‌లో ఒక్కొక్కడికి బుర్రపాడు.. గుడ్డలు జారుడే అనేలా సినిమా ఉంటుందన్నారు. టికెట్ డబ్బులు వేస్ట్ అయ్యాయనే మాట రానివ్వమని అన్నారు. జైన్స్ నాని మాట్లాడుతూ 'సినిమా ÷-లక్లైమాక్స్‌లో ఒక చిన్న ట్విస్ట్ ఉంటుంది. మంచి సందేశం కూడా ఉంటుంది. అన్ని వాణిజ్య హంగులతో తెరకెక్కించాం. కిరణ్ అబ్బవరం పాత్రచిత్రణ సరికొత్తగా ఉంటుంది. ఇంతకు ముందెన్నడూ చేయని పాత్రను ఈ చిత్రంలో పోషించారు. ప్రచార చిత్రాలతోనే ప్రేక్షకుల్లో అంచనాలు ఏర్పడ్డాయి. సినిమా కూడా అదే స్థాయిలో ఉంటుంది' అని చెప్పారు.రాజేశ్ దండా మాట్లాడుతూ 'ఈ సినిమాను 47 రోజుల్లో పూర్తి చేశాం. కేరళలో ఆహ్లాదకరమైన వాతావరణంలో చిత్రీకరణ చేశాం. సెట్‌లో ప్రతి రోజూ నవ్వుకున్నాం. సెట్‌లో నవ్వించిన ఏ సినిమా కూడా సక్సెస్ విషయంలో గురి తప్పలేదు. 'కె-ర్యాంప్' కూడా మంచి విజయాన్ని అందుకుంటుంది' అని ఆకాంక్షించారు. సీనియర్ నటుడు వీకే నరేశ్ మాట్లాడుతూ 'ఈ సినిమా చూసిన తర్వాత అందరూ మహేశ్ బాబు, అల్లు అర్జున్, నాని తర్వాత కిరణ్ పేరే చెబుతారు.

## ఆకట్టుకోలేక పోయిన తెలుసు కదా..మూవీ

'డీజే టిల్లు, టిల్లు స్క్వేర్' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న సిద్ధు జొన్నలగడ్డను 'జాక్' సినిమా రిజల్ట్ నిరాశ పర్చింది. దాంతో కాస్తంత జాగ్రత్త పడుతూ 'తెలుసు కదా' మూవీని చేశాడు. నీరజ కోనను దర్శకురాలిగా పరిచయం చేస్తూ, ఈ మూవీని టీజీ విశ్వప్రసాద్, ఆయన కూతురు కృతి నిర్మించారు.

వరుణ్ (సిద్ధు జొన్నలగడ్డ) ఓ అనాథ. అతని స్నేహితుడు అభి (వైవా హర్ష). ఇద్దరూ చిన్నప్పుటి నుంచి కలిసే పెరుగుతారు. మొదటి నుండి తనకంటూ ఓ సొంత కుటుంబం ఉండాలని కలలుకంటూ ఉంటాడు సిద్ధు. తన ప్రమేయం లేకుండానే జరిగిన ఓ బ్రేకప్ తర్వాత బుద్ధిగా అంజలి (రాశీఖన్నా)ని పెళ్లి చేసుకుంటాడు వరుణ్. పెళ్ళి అయిన కొన్ని నెలలకే అంజలికి పిల్లలు పుట్టరనే విషయం తెలుస్తుంది. దాంతో సరోగసీ ద్వారా పిల్లలను కనాలని అనుకుంటారు. అందుకోసం రాగ కుమార్ (శ్రీనిధి శెట్టి) అనే డాక్టర్ ముందు కొస్తుంది. వరుణ్, అంజలికి తాను సరోగసీ ద్వారా బిడ్డ కంటానని చెబుతుంది. అందుకు వరుణ్ అంగీకరించాడా? వరుణ్ కూ రాగాకు ముందే పరిచయం ఉందా? ఆ పరిచయాన్ని ఎందుకు వీళ్ళిద్దరూ అంజలి దగ్గర దాచి పెట్టారు? దాని పర్యవసానం ఏమిటీ? అనేది మిగతా కథ. ముక్కోణ ప్రేమకథా చిత్రాలకు కొదవలేదు. ప్రతి యేడాది ఎన్నో అలాంటి సినిమాలు వస్తూనే ఉంటాయి. ఇది అదే తరహా రోమ్ కామ్ మూవీ అయినా... ఇందులో విషయం కాస్తంత భిన్నమైంది. ముక్కోణ ప్రేమకథ కంటే కూడా పెళ్ళైన తర్వాత ఓ యువకుడి జీవితంలో జరిగిన విచిత్రమైన సంఘటనలను బేస్ చేసుకుని సాగే కథ ఇది. కొత్తగా పెళ్ళైన ఓ జంట మధ్యలోకి సరోగసీ మదర్ గా ఎక్స్ గర్ల్ ఫ్రెండ్ వస్తే ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయనే అంశంతో నీరజ కోన ఈ కథను రాసుకున్నారు. ఫస్ట్ హాఫ్ ఆసక్తికరంగా సాగినా... సెకండ్ హాఫ్ లో వరుణ్ నిజాన్ని బయటపెట్టిన తర్వాత మూవీ స్పీడ్ తగ్గిపోయింది. అక్కడ నుండి క్లయిమాక్స్ వరకూ లవ్ అండ్ హేట్ రిలేషన్ లోనే కథంతా సాగింది. ఈ మూడు పాత్రల్లో ఎవరికి వారు... తాము తీసుకున్న నిర్ణయం కరెక్ట్ అనే భావనలో ఉన్నా... థియేటర్లోని ప్రేక్షకుడు మాత్రం ఎవరి పక్షానా నిలబడే పరిస్థితి ఉండదు. నాలుగు పాత్రల చుట్టూనే సినిమా అంతా సాగడం బోర్ కొట్టిస్తుంది. ద్వితీయార్థంలో డ్రామాను పక్కన పెట్టేసి, డైలాగ్స్ మీద మూవీని నడిపే ప్రయత్నం చేసింది నీరజా కోన. తీవ్రమైన భావోద్వేగాలను పండించాల్సి చోట పై పై సన్నివేశాలతో సినిమా సాగిపోయింది. లైఫ్ లో చిల్ అవ్వాలనుకునే కేర్ ఫ్రీ గర్ల్ గా శ్రీనిధి శెట్టి బాగానే చేసింది. రాశీ ఖన్నా పాత్ర హుందాగానే సాగినా సెకండ్ హాఫ్ లోని ట్విస్ట్లు అండ్ టర్న్ ను ఎక్స్ ప్రెస్ చేయడంలో లోటు కనిపించింది. హీరో స్నేహితుడిగా వైవా హర్ష బాగా చేశాడు. అతని పాత్రే సినిమాలో కొంత రిలీఫ్ ను ఇచ్చింది. మిగిలిన మూడు, నాలుగు పాత్రలు ఇలా వచ్చి అలా వెళ్ళిపోయేవే... ఏ పాత్రకూ ప్రాధాన్యం లేదు.

## 'కింగ్ 100'లో టాలీవుడ్ క్వీన్ స్వీటీ...?



నాగార్జున హీరోగా గత ఏడాది సంక్రాంతికి 'నా సామిరంగ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ సినిమా తీవ్రంగా నిరాశ పరచడంతో కథల ఎంపిక విషయంలో నాగ్ ఆచితూచి వ్యవహరిస్తున్నాడు. ఆయన చాలా గ్యాప్ తీసుకుని ఈ ఏడాది కుబేరా, కూలీ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన కుబేరా సినిమాలో నాగార్జున ముఖ్య పాత్రలో నటించాడు. ఆ సినిమాకు మంచి టాక్ వచ్చింది. అయితే నాగార్జున పాత్ర విషయంలో ఫ్యాన్స్ సంతృప్తిగా లేరని చెప్పాలి. ఇక రజనీకాంత్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన కూలీ సినిమాలో నాగార్జున నెగటివ్ రోల్‌లో కనిపించాడు. ఆ పాత్రకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. అయితే సినిమా కమర్షియల్‌గా ఆశించిన స్థాయిలో ఆడలేదు. కూలీ సినిమాలో ఏదో మిస్ అయింది అంటూ రివ్యూవర్స్ నెగటివ్ రివ్యూలు ఇచ్చారు.ఒకానొక సమయంలో ఏడాదిలో మూడు నాలుగు, అంతకు మించి సినిమాలతో వచ్చిన నాగార్జున ఇప్పుడు హీరోగా ఏడాదికి కనీసం ఒక్క సినిమాను సైతం విడుదల చేయక పోవడం అభిమానులకు తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. ఎట్టకేలకు నాగార్జున కొత్త సినిమా ప్రారంభం అయింది. తమిళ దర్శకుడు ఆర్ కార్తీక్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాను నాగార్జున 100వ సినిమాగా ప్రచారం చేస్తున్నారు. ఈ మైల్ స్టోన్ మూవీని నాగ్ చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో అఖిల్, నాగ చైతన్య ముఖ్యమైన గెస్ట్ రోల్స్ చేస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు ఆ విషయం గురించి అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. ఇక ఈ సినిమాలో హీరోయిన్స్ గురించి మొదటి నుంచి పుకార్లు షికార్లు చేస్తూనే ఉన్నాయి. తాజాగా మరో ఆసక్తికర పుకారు ఒకటి హీరోయిన్ గురించి రావడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.నాగార్జున హీరోగా టబు హీరోయిన్ఇప్పటికే ఈ 100వ సినిమా షూటింగ్‌లో జాయిన్ అయ్యాడు. అధికారికంగా ప్రకటన వచ్చేది ఎప్పుడు అని అక్కినేని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్న ఈ సినిమా షూటింగ్ లో ఇటీవలే టబు సైతం జాయిన్ అయిందని వార్తలు వస్తున్నాయి. నాగార్జున, టబు కలయిక అంటే ఫ్యాన్స్ కి పక్కా పైసా వసూల్ అంటూ సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో టబుతో కలిసి నాగార్జున నటించిన విషయం తెల్సిందే. ఇప్పుడు మరో హీరోయిన్‌గా అనుష్క ఈ సినిమాలో నటించబోతుంది అనే వార్తలు వస్తున్నాయి. సినిమాలో నాగార్జున డ్యూయల్ రోల్ అనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అదే నిజం అయితే రెండో హీరోయిన్‌గా అనుష్క నటించడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## సామ్రాజ్యం ప్రోమో విడుదల చేసిన ఎన్టీఆర్

తమిళ అగ్ర హీరో శిలంబరసన్ టీఆర్ అలియాస్ శింబు హీరోగా జాతీయ అవార్డు దర్శకుడు, క్రియేటివ్ జీనియస్ వెట్రిమారన్ తెరకెక్కిస్తున్న చిత్రం అరసన్. తెలుగులో సామ్రాజ్యం పేరుతో రానుంది. తాజాగా ఈ చిత్రం ప్రోమోను యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఎక్స్ ద్వారా శుక్రవారం ఉదయం విడుదల చేశారు. ఇంకా షూటింగ్ పూర్తిగా పట్టాలెక్కని ఈ చిత్రం ఉత్తర చెన్నై నేపథ్యంలో గ్యాంగ్‌స్టర్ కథతో రూపొందుతుండగా అనిరుధ్ సంగీతం అందిస్తున్నాడు. తాజాగా విడుదల చేసిన ప్రోమో 4 నిమిషాలకు పైగా ఉండడమే గాక చూస్తే చాలా రా అండ్ రస్టిక్ లాగా ఉంది. హాత్యా నేరం అభియోగంతో కోర్టుకు వచ్చిన హీరో జడ్జి ముందు నాకేమీ తెలియదు నన్ను ఇరికించారు అని చెబుతూనే మరో వైపు యంగ్ హీరో ముగ్గురిని నరికి చేతులు కడిగే సన్నివేశాలను ప్రజెంట్ చేశారు. బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా బాగానే ఉంది. ప్రోమో ఆరంభఃలో జైలర్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ ఎంట్రీ అతనితో హీరో మాట్లాడే డైలాగ్స్ అదిరిపోయాయి. ముఖ్యంగా నా స్టోరీని ఎవరితో చేపిద్దామనుకుంటున్నారు.. ఎన్టీఆర్‌తో చేపించండి కుమ్మేస్తాడు అంటూ శింబ ఉచెప్పే డైలాగ్ ఆకట్టుకునేలా ఉంది. గతంలో వెట్రిమారన్, ధనుష్ కాంబోలో వచ్చిన వడ చెన్నై సినిమాను యూనివర్స్‌గా మార్చి అందులో ఓ పార్ట్‌గా ఈ సినిమాను తీసుకు వస్తున్నారు. ఇదిలాఉంటే ఈ చిత్రంలో సమంత, కీర్తి సురేశ్, సాయి పల్లవిలు ముగ్గురిలో ఇద్దరు కథానాయికలుగా చేయనున్నట్లు తెలుస్తోంది.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,